


# విజయభాను




విజయవాడ, శుక్రవారం 07-07-2017 | VIJAYABHANU DAILY VIJAYAWADA EDITION | సంపుటి : 10 సంచిక : 34 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## మొదటి ప్రపంచ యుద్ధవీరులకు

# మోదీ నివాళులు

### - జర్మనీలో జరిగే జీ 20 సదస్సుకు హాజరుకానున్న మోదీ

ఇజ్రాయెల్: మూడు రోజుల పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతాన్యాహుని కలిసిన సంగతి తెలిసిందే. మూడు రోజుల పర్యటనలో భాగంగా నెతాన్యాహుతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం నెతాన్యాహు.. మోదీకి టెల్ అవీవ్ నగరంలోని ఓ ఇండియన్ రెస్టారెంట్‌లో విందు ఏర్పాటు చేశారు. అయితే నెతాన్యాహు అదే రెస్టారెంట్‌కి 30 ఏళ్ల క్రితం తన భార్యతో కలిసి డేట్‌కి వెళ్లినట్లు ఆయన మీడియా ద్వారా వెల్లడించారు. సరిగ్గా 30 ఏళ్ల క్రితం ఇదే రెస్టారెంట్‌కి నా భార్యతో వెళ్లాను. ఇక్కడ ఫుడ్ చాలా బాగుంటుంది. మోదీ వస్తున్న సందర్భంగా విందు ఏర్పాటు చేయమని రెస్టారెంట్ యజమాని రీనా పుష్కర్ణకి చెప్పాను. ఇప్పుడు నేను మోదీతోచేసిన డిన్నర్, నా భార్యతో వెళ్లిన డేట్ రెండూ ఒకేలా అనిపించాయి అని నెతాన్యాహు చమత్కరించారు.

పర్యటనలో భాగంగా గురువారం మోదీ మొదటి ప్రపంచయుద్ధ అమరవీరులకు నివాళులర్పించారు. మొదటి ప్రపంచయుద్ధంలో అమరులైన భారతీయ సైనికుల సమాధి వద్ద మోదీ, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో కలిసి పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళు లర్పించారు. అనంతరం యుద్ధంలో అమరుడైన తరువాయి 2లో



## యువతలో నైపుణ్యాలు పెంచడమే స్వర్ణభారత్ లక్ష్యం

### కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు




విజయవాడ : గ్రామీణ ప్రాంతాల యువతలో వృత్తి నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యంగా స్వర్ణభారత్ ట్రస్టు పనిచేస్తోందని కేంద్రమంత్రి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్టు విజయవాడ చాప్టర్‌లో వివిధ అంశాల్లో శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు అర్హత, ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఆంధ్రా బ్యాంకు, జీఎమ్ఆర్ ఫౌండేషన్, ఇండియన్ బ్యాంకు సౌజన్యంతో శిక్షణ ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ.. ట్రస్టు ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 1880 మందికి వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. వీరిలో 1350 మందికి ఉద్యోగావకాశాలు కల్పించినట్లు తెలిపారు. యువత నైపుణ్యం పెంపొందించుకుని ఆర్థికంగా ఎదగాలి ఆకాంక్షించారు. స్వర్ణ భారత్‌లో ప్రణాళికా బద్ధంగా శిక్షణ ఇస్తున్నా మని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర మంత్రి కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో స్వర్ణభారత్ ట్రస్టును ఏర్పాటు చేసి ఎన్నో పేద కుంటుంబాలకు ఉపాధి చూపుతున్న ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్‌ను అభినందించారు.

ట్రస్టు రూపకర్త కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి చుక్కపల్లి ప్రసాద్, డైరెక్టర్ పరదేశి, ఆంధ్రా, ఇండినయ్ బ్యాంకుల కార్యదర్శులు శివ కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీకి వెయ్యి కొత్త బస్సులు

విజయవాడ : రాష్ట్రంలో ఆర్టీసీకి త్వరలో వెయ్యి కొత్త బస్సులు రానున్నట్లు ఆ సంస్థ ఎండీ డాక్టర్ మాలకొండయ్య తెలిపారు. చిలకలూరిపేట డిపోను ఆయన పరిశీలించారు. వాణిజ్య సముదాయానికి అద్దెకు ఇవ్వనున్న బస్టాండ్‌లోని స్థలాన్ని పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం గ్యారేజీ లోపల సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గత ఏడాది ఆర్టీసీకి రూ.813 కోట్ల నష్టం వచ్చిందన్నారు. ఏప్రిల్, మే నెలల్లో దాన్ని చాలా వరకు తగ్గించుకోగలిగామన్నారు. జూన్ నెలలో రూ.7 కోట్ల నుంచి రూ. 10 కోట్ల వరకు నష్టం రావచ్చన్నారు. వర్షాలు పడిన తరువాత ట్రాఫిక్ తగ్గకుండా కష్టపడి పనిచేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. గత నెలలో ఆర్టీసీ ద్వారా రూ.406 కోట్ల రెవెన్యూ వచ్చిందన్నారు. అంతకు ముందు నెల రూ.421 కోట్లు వచ్చిందన్నారు. సరాసరి నెలకు రూ.400 కోట్లు వస్తేనే నష్టం తగ్గించుకోవచ్చన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో ఉపయోగపడని స్థలాలను గుర్తించి వాటి నుంచి ఆదాయ మార్గాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జనాలు లేని మార్గాలలో బస్సులు తగ్గించుకోవాలన్నారు. ప్రస్తుతం కి.మీ.కు రూ.13 నుంచి రూ.14లు నష్టం వస్తుందన్నారు. రాష్ట్రంలో గతంలో మూత బడిన పెనుగొండ, కొవ్వూరు, నిడదవోలు తదితర ఏడు ప్రాంతాలలో డిపోలు తిరిగి ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుతం కొత్తగా డిపోల ఏర్పాటు లేదన్నారు. రాష్ట్రంలో 13 లక్షల నుంచి 14 లక్షల మంది విద్యార్థులకు స్టూడెంట్ బస్సు పాస్‌లు ఇస్తున్నామన్నారు. వారిలో 12 సంవత్సరాల బాలురకు, 18 సంవత్సరాలలోపు బాలికలకు ఉచితమన్నారు. ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసే ఉద్దేశం లేదని ఆశాఖ మంత్రి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అంతకు ముందు చిలకలూరిపేట డిపో ప్రగతిని డీఎం వెంకటేశ్వర్లు ఎండీకి వివరించారు.

## భారత్‌కు వ్యాపించిన థిలాపియా లేక్ వైరస్

### జాగ్రత్త పడాలంటున్న ఎంపెడా అధికారులు



భీమవరం: చేపల సాగు ఉన్న దేశాలను థిలాపియా లేక్ వైరస్ వణికిస్తోంది. తాజాగా భారతదేశంలో కూడా వ్యాప్తి చెందినట్లు తరువాయి 2లో

### ద్వైపాక్షిక సమావేశానికి వాతావరణం సరిగా లేదు

## బెట్టు చేస్తున్న చైనా

బీజింగ్ : చైనా బెట్టు చేస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఆ దేశాధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ద్వైపాక్షిక చర్చలు జరిపేందుకు వాతావరణం సరిగా లేదంటోంది. సిక్కిం సెక్టర్‌లో భారత్-చైనా మధ్య ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు ఈ ప్రకటన చేశారు. జర్మనీలోని హాంబర్గ్‌లో జీ-20 సమావేశాలు శుక్రవారం నుంచి జరుగుతాయి. ఈ సదస్సులో మోదీ, జిన్‌పింగ్ పాల్గొంటారు. ఈ తరువాయి 2లో

## హైకోర్టులోనే తేల్చుకోండి : సుప్రీం



దిల్లీ: వైకాపా ఎమ్మెల్యే రోజాను ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసిన అంశంపై దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది.

ఈ కేసు వ్యవహారం హైకోర్టులో ఇంకా పెండింగ్ లోనే ఉన్నందున తాము జోక్యం చేసుకోలే మని స్పష్టం చేసింది. హైకోర్టులోనే ఈ కేసు అంశాన్ని తేల్చుకోవాలని రోజా తరపు న్యాయవాదులకు సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. రోజా ఇప్పటికే క్షమాపణ చెప్పారని, లేఖ కూడా పంపారంటూ ఆమె తరఫున న్యాయవాదులు సుప్రీంకు తెలపగా.. రాష్ట్ర ప్రభుత్వానికి అందలేదని ప్రభుత్వం తరువాయి 2లో

## సోషల్ మీడియాలోకి

# ఏపీ ఏసీబీ

విజయవాడ: రాష్ట్రంలో అవినీతిపరుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న అవినీతి నిరోధక శాఖ సోషల్ మీడియాలోకి ప్రవేశించింది. అవినీతి అధికారుల భరతం పట్టేందుకు భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలకు పదును పెట్టేందుకు రెండు రోజులపాటు విజయవాడలో ఏసీబీ డీజీ ఆర్పీ ఠాకూర్ అధ్యక్షతన నిన్న సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశం చివరి రోజైన గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ చేతుల మీదుగా ప్రముఖ సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, ట్విటర్ ఖాతాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఠాకూర్ మాట్లాడుతూ.. అక్రమాస్తులను స్వాధీనం చేసుకొని ప్రభుత్వ అవసరాలకు వాడుకొనేలా, బినామీలపైనా కఠిన చర్యలు తీసుకొనేందుకు చట్టాలను రూపకల్పన చేయనున్నట్టు చెప్పారు. అవినీతి నిరోధానికి ట్రిపుల్ పీ పద్ధతిని అమలుపరుస్తామన్నారు. సీబీఐ, కేంద్ర పన్నుల శాఖ అధికారులతోనూ చర్చలు జరుపుతున్నట్టు చెప్పారు. లంచగొండులు, అవినీతి అధికారుల గురించి బహిర్గతం చేయడంలో మీడియా సహకారం ఎంతో బాగుందన్నారు. అవినీతి వ్యవహారాలకు సంబంధించి ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా తమకు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మహిళలపై ఎంపీ వివాదాస్పద వ్యాఖ్యలు



తిరువనంతపురం: బాధ్యతాయుతమైన పార్లమెంట్ సభ్యుడి హోదాలో ఉన్న వ్యక్తి.. మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారు. మలయాళ చిత్రపరిశ్రమలో కాస్టింగ్ కౌచ్(అవకాశాల పేరుతో లోబరుచుకోవడం) పద్ధతి లేదని చెబుతూనే.. చెడ్డ మహిళలతోనే అలా ప్రవర్తిస్తారని అన్నారు. కేరళ ఎంపీ, ప్రముఖ మలయాళీ నటుడైన ఇన్నోసెంట్ తాజాగా తరువాయి 2లో

## క్రికెట్ కోసం ఉద్యోగం వదులుకుని..

వార్తలో 8లో

## టేకిట్ ఈజీ



నావి మరీ పాడు అలవాట్లు కాదు... ఇది ఆరోగ్యం కోసం తీసుకుంటున్నా !!

## రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి విజయం తథ్యం



విజయవాడ : ఈ నెల 17న జరిగే రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి రామ్‌నాథ్ కోవింద్ విజయం సాధించడం తథ్యమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు పేర్కొన్నారు. స్థానిక భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోవింద్ మంచి అభ్యర్థి అని ఆయన గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యునిగా, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, భాజపా దళిత మోర్చా జాతీయ అధ్యక్షునిగా పనిచేశారన్నారు. ఇప్పటికే ఆయనకు 60 శాతం ఎలక్టోరల్ ఓట్లు ఉన్నాయన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెస్ మినహా మిగిలిన ప్రధాన రాజకీయ పార్టీలు కోవింద్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నా యన్నారు. ఆత్మప్రబోధం మేరకు తనకు ఓటెయ్యాలని కాంగ్రెస్ అభ్యర్థి కోరుతున్నారని, అదే ఆ పార్టీ కొంపముంచ బోతుందన్నారు. ఏపీలో కాంగ్రెస్‌కు రెండు ఓట్లే ఉన్నాయన్నారు. ఎన్డీయే అభ్యర్థి విజయవాడ పర్యటన విజయవంతమైందని రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధులు ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటించారన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలోని మంత్రివర్గాల్లో భాజపా, తెదేపా ప్రజాప్రతినిధులు మంత్రులుగా కొనసాగు తున్నారని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఇరు పార్టీల పొత్తుపై అనుమానాలు అక్కర్లేదన్నారు. రెండు పార్టీల నడుమ మైత్రి కొనసాగుతుందన్నారు. విశాఖపట్నంలో చోటుచేసుకున్న భూ కుంభకోణంపై విచారణ కొనసాగుతుందని తప్పు చేసిన వారెవరైనా చర్యలు ఉంటాయన్నారు. అందరి వికాసం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. బలమైన భాజపాతో బలమైన భారత నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. గడచిన మూడేళ్ల భాజపా పాలన జనరంజకంగా.. అవినీతిరహితంగా సాగిందన్నారు. అంత్యోదయ స్ఫూర్తితో అందరి అభివృద్ధికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు. ఏపీఎండీఐసీ ఛైర్మన్ ఆర్.లక్ష్మీపతి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు యడ్లపాటి రఘునాథబాబు, మాజీ శాసనసభ్యులు దారా సాంబయ్య, రాష్ట్ర నాయకులు నలబోలు విష్ణు, పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నలబోతు వెంకట్రావు, జిల్లా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




# ప్రపంచ జూనోసిస్ డే



ఒంగోలు గ్రామీణం: జూనోసిస్ డే సందర్భంగా ఒంగోలు లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సంయుక్త కలెక్టర్ నాగలక్ష్మి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ... జంతువుల నుంచి మనుషులకు... మనుషుల నుంచి జంతువులకు సంక్రమించే వ్యాధులను జూనోసిస్ వ్యాధులుగా నిర్ధారించడం జరుగుతుందన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ వైద్య శిబిరంలో ఒంగోలు నగరవాసులు తమ పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా వాక్సిన్ వేయించాలని సూచించారు. కార్యక్రమంలో జేడీ రవీంద్రనాథ్ ఠాకూర్, డీడీ మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన రేషన్ సరకులు అందించాలి

కోసిగి: కార్డుదారులకు నాణ్యమైన రేషన్ సరకులు పంపిణీ చేయాలని కార్డుదారులు అబ్రహాం, తిక్కయ్యలు అన్నారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట మండల పరిధిలోని జుమ్మలదిన్నె గ్రామానికి చెందిన కార్డుదారులు బైఠాయించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామంలో డీలర్లు పురుగులు పట్టిన వేరుశనగ విత్తనాలు, కందిపప్పును పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై డీలర్లను అడగ్గా పొంతన లేని సమాధానాలు ఇస్తున్నారని వారు ఆరోపించారు. దీనిపై అధికారులు స్పందించి నాణ్యమైన సరకులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఉపతహసీల్దారు రజనీ కాంత్ రెడ్డికి అందజేశారు. దీనికి స్పందించిన ఆయన మాట్లాడుతూ.. డీలర్లు న్యాయమైన సరకులతో పాటు సకాలంలో కార్డుదారులకు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అభివృద్ధిలో నగర ప్రజల సలహాలు స్వాగతిస్తాం: మేయర్

ఫత్తేఖాన్‌పేట : విద్యాభివ ృద్ధికి గతంలో ఎన్నడూ లేనివిధంగా నగరపాలకసంస్థ నుంచి రూ.3.50 కోట్లు కేటాయించామని నగర మేయర్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. నగరపాలకసంస్థ సమావేశమందిరంలో స్థాయి సంఘ సమావేశాన్ని నిర్వహించారు. స్టాండింగ్ కమిటీ ఆమోదం కోసం ప్రవేశపెట్టిన 25 అంశాల్లో 24ను సభ్యులతో కలిసి ఆమోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ చేపడుతున్న అభివ ృద్ధి పనుల్లో విద్యారంగానికి తొలి ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు, సైన్స్‌ల్యాబ్ వసతి, కంప్యూటర్, తరగతి గదులకు రూ.2కోట్లు వినియోగిస్తున్నామని తెలిపారు. నగరంలోని ఏడు ప్రాంతాల్లో అంగన్‌వాడి ప్రీమోడల్ స్కూళ్లను ఆధునికీకరణకు రూ.60లక్షలు వెచ్చిస్తున్నామని వివరించారు. కోట ిరూపాయలతో నగరపాలక రెసిడెన్షియల్ కళాశాలను నూతనంగా ఏర్పాటు చేశామన్నారు. నగర వ్యాప్తంగా భూగర్భ డ్రైనేజీ, మంచినీటి పనులు 43 శాతం పూర్తయ్యాయని వివరిం చారు. ఆయా పనులు పూర్తయితే దోమలు, పందుల బెడదను పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. నగరాన్ని అభివ ృద్ధి పథంలో నడిపేందుకు ప్రజలు సహకారం అవసరమని వారి నుంచి సలహాలు, సూచలను స్వీకరిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఢిల్లీరావు, స్థాయి సంఘ సభ్యులు మధు, పెంచలయ్యనాయుడు, సునీత, ప్రశాంత్‌కిరణ్, నగరపాలకసంస్థలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 8, 9 తేదీల్లో బాస్కెట్‌బాల్ పోటీలు

కర్నూలు : స్థానిక బి-క్యాంపు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని బాస్కెట్‌బాల్ ఎరీనాలో 8, 9 తేదీల్లో పాఠశాల స్థాయి అండర్-14, అండర్-17 విభాగాల్లో బి-క్యాంపు బాస్కెట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్ పాఠశాలల బాస్కెట్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ నాయకులు సంపత్‌కుమార్, వాసుదేవరావులు తెలిపారు. ఈ సందరేగా వారు మాట్లాడుతూ.. నగరంలోని పాఠశాలల నుంచి 10 బాలబాలికల జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు.

## మంత్రి శిద్దాను కలిసిన ఏవియేషన్ సంస్థ ప్రతినిధులు

ఒంగోలు : దొనకొండ పారిశ్రామకవాడలో పరిశ్రమ నెల కొల్పడానికి ముందుకొచ్చిన ఉక్రెయిన్‌కు చెందిన టైటానిక్ ఏవియేషన్ ఏరోస్పేస్ ఇండియా కంపెని ప్రతినిధులు గురువారం రాత్రి మంత్రి శిద్దా రాఘవరావును కలిసి మాట్లాడారు. కంపెనీ ఛైర్మన్ కె.కె.గిరికుమార్, వైస్ ఛైర్మన్ చంద్రశేఖర్, ఓఎస్డీ సాగర్ మంత్రిని ఆయన నివాసంలో కలిసి.. దొనకొండ వద్ద వారు ఏర్పాటు చేయబోతున్న పరిశ్రమ గురించి వివరించారు. అవసరమైన భూమి కేటాయించాలని కోరారు. దానికి మంత్రి సానుకూలంగా స్పందించారు. వెంటనే అవసరమైన మేరకు కేటాయించే ఏర్పాటు చేస్తామని వారికి స్పష్టం చేశారు.

## 16 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

సంతమాగునూరు: తెలంగాణ రాష్ట్రంలోని మిర్యాలగూడ నుంచి కర్ణాటక రాష్ట్రం బంగారుపేటకు అక్రమంగా తీసుకెళ్తున్న 16 టన్నుల రేషన్ బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ అధికారులు ప్రకాశం జిల్లా సంతమాగునూరు మండలం పుట్టావారిపాలెం కూడలి వద్ద గురువారం పట్టుకున్నారు.

# చౌక దుకాణాల్లో చక్కెర, కందిపప్పు పంపిణీ

### మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

వెంకటగిరి: ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి చౌక దుకాణాల్లో చక్కెర, కందిపప్పు, పామాయిల్ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు గురువారం తెలిపారు. వెంకటగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన మాట్లాడుతూ.. మిల్లర్లు సీఎంఆర్ కింద ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని తెలిపారు. నెల్లూరు జిల్లాలో దాదాపు రూ. 28 కోట్ల బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై నెల్లూరులో సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో మిల్లర్లు సీఎంఆర్ కింద బియ్యం ఇవ్వకపోతే వారిపై ఆర్‌ఆర్ యాక్ట్ కింద అరెస్టులు తప్పవన్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఎమ్మెల్యే రామక ృష?, పుర అధ్యక్షురాలు దుంతు శారద, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకు స్వచ్ఛ గంధం

విజయపుర : శతాబ్దాల కాలం నాటి బావులకు పూర్వ వైభవం సంప్రాప్తించిందటే ఆశ్చర్యంగా ఉంది కదూ? నమ్మలేని పక్షంలో ఓసారి విజయపుర వెళ్లిరావాల్సిందే! ఈ చారిత్రక పురంలోని ఆదిల్ షాహి రాజుల కాలం నాటి బావులు పూర్వ వైభవాన్ని సంతరించుకుంటున్నాయి. మొన్నటి వరకు చెత్తకుప్పలు వేసే గోతులుగా, శిథిలమైన కట్టడాలుగా, పూడిపోయిన స్థితిలో ఉండిన బావులకు పూర్వ వైభవం వస్తోంది. కార్పొరేట్ సంస్థల నుంచి సామాజిక బాధ్యత పథకం కింద సేకరించిన రూ.8.50 కోట్ల నిధులతో తాజ్ బావడి, శాండల్ బావడి, చందా బావడి, ఇబ్రహీపుర బావడి, పేటె బావడి, ఇబ్రహీంపుర బావడి... ఇలా 21 ప్రాచీన కట్టడ బావుల్ని పునరుద్ధరిస్తున్నారు. 15వ శతాబ్దంలో బిజాపుర (ఇప్పటి విజయపుర)ను పాలించిన ఆదిల్‌షాహి రాజులకు నగరంలో నీటి కొరత ఎదురుకారాదనే ఉద్దేశంతో ఏకంగా వందకుపైగా బావుల్ని తవ్వించారట. ఇవన్నీ కూడా నాలుగు వందల చదరపు అడుగులకు పైగా విస్తీర్ణంతో చక్కనైన కట్టడాలతో ఓ భవనాన్ని పోలి ఉంటాయి. వీటి లోతు వంద అడుగుల వరకు ఉంటుంది.

## ఇష్టంలేని రేషన్ సరకులు కొనమంటే చర్యలు

### ఆహార శాఖ మంత్రి కామరాజ్

చెన్నై : రేషన్ దుకాణాల్లో కార్డుదారులు ఇష్టపడని సరకులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేసే సిబ్బందిపై చర్యలు చేపట్టనున్నట్టు రాష్ట్ర ఆహారశాఖ మంత్రి కామరాజ్ తెలిపారు. శాసన సభలో డీఎంకే ఓ ప్రత్యేక సావధాన తీర్మానం తీసు కొచ్చింది. దీనిపై ఆ పార్టీ సభ్యుడు సెంగుట్టువన్ మాట్లాడుతూ... కొద్ది నెలలుగా రేషన్ దుకాణాల్లో పూర్తిస్థాయిలో సరకులను అందించడం లేదని, ఇష్టం లేని సరకులు కూడా కొనాలంటూ సిబ్బంది ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. దీనిపై ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఇందుకు మంత్రి కామరాజ్ సమాధానమిస్తూ... రేషన్ దుకాణాల్లో 20 కిలోల ఉచిత బియ్యాన్ని అందిస్తున్నారని చెప్పారు. 2016 డిసెంబరు వరకు కంది, మినప పప్పులు, పామాయిల్‌ను నిరా టంకంగా సరఫరా చేసినట్లు తెలిపారు. రానున్న ఆగస్టు వరకు అవసరమైన కందిపప్పు, పామాయిల్ సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. కిరోసిన్‌ను అవసరమైన వారికి మాత్ర ఇస్తున్నారని పేర్కొన్నారు. చెన్నై, ఇతర జిల్లా కేంద్రాల్లో పది కిలోల గోధుమలు.... మిగతా ప్రాంతాల్లో అయిదు కిలోల చొప్పున అందిస్తున్నారని వివరించారు. అందువల్ల దుకాణాల్లో సరకుల అందజేతలో ఎలాంటి ఆటంకాలూ ఎదురు కావడం లేదని తెలిపారు. ప్రజలు ఇష్టపడని సరకులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేసే సిబ్బందిపై తగిన చర్యలు చేపట్టనున్నట్టు పేర్కొన్నారు.

# కూరలో నీటిని తగ్గించండి

### రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు సిప్రా మల్లిక్



బ్రహ్మపురనగరం : మధ్యాహ్న భోజనం పథకం కింద వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేస్తున్న కూరల్లో నీరు ఎక్కువగా వేస్తుండడం వల్ల కూరలు పలుచగా ఉంటున్నాయని, నీటిని తగ్గించి మరింత రుచికరంగా వండాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు సిప్రా మల్లిక్ నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం ఆమె గంజాం జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రజా పంపిణీ వ్యవస్థ పనితీరును పరిశీలించారు. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజనం వండి అందజేస్తున్న మనా ట్రస్ట్ వంటశాలను ఆమె పరి శీలించారు. అంతకు ముందు ఆమె అంబపువా, రంగుణి బొంధొ వీధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. స్థానిక లంజిపల్లిలోని ఓ కంట్రోలు దుకా ణంలో ప్రజా పంపిణీ వ్యవస్థ పనితీరును చూశారు. ఆ తర్వాత ఆమె జిల్లా లోని వివిధ ప్రాథమిక పాఠ శాలల్లో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనం పరిశీ లించారు. కొరాపల్లిలో ఒడిశా ఆదర్శ విద్యాలయలో పరి స్థితిని పరిశీలించిన ఆమె సంతృప్తి వ్యక్తంచేశారు. మల్లిక్ వెంట (డీఈఓ) సనా తన పండా, జిల్లా పౌర సరఫరా అధికారి తదితరులున్నారు.

## నీట్ ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

బెంగళూరు : కర్ణాటక పరీక్ష ప్రాధికార చేపట్టే వైద్య, దంత కోర్సుల ప్రవేశాలకు నీట్-2017 అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఇప్పటికే పేర్లను నమోదు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. ప్రైవేటు, అల్ప సంఖ్యాక, ఎన్‌ఆర్‌ఐ కోటాలో సీట్లను ఆశిస్తున్న వారు ఆయా కళాశాలల నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకోవాలి.

## చెరకు రైతుల డిమాండ్లపై చర్యలు

### మంత్రి ఎంసీ సంపత్

చెన్నై : చెరకు రైతుల డిమాండ్లు నెరవేర్చడానికి చర్యలు చేపట్టనున్నట్టు మంత్రి ఎం.సి.సంపత్ తెలిపారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తర్వాత పొన్ముడి (డీఎంకే) మాట్లాడుతూ... దక్షిణ భారత చెరకు రైతుల సంఘం ఆధ్వర్యంలో నిరాహారదీక్ష చేపడుతున్నారని గుర్తుచేశారు. వారికి బకాయిలు వెంటనే అందించాలని కోరుతున్నట్లు తెలిపారు. మద్దతు ధర కూడా పెంచాలని డిమాండ్ చేస్తున్నారని గుర్తుచేశారు. దీనిపై రాష్ట్రప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. దీనికి మంత్రి సంపత్ స్పందిస్తూ... చెరకు రైతులకు ప్రభుత్వ చక్కెర మిల్లుల ద్వారా అందించాల్సిన బకాయిలు రూ.235 కోట్లు మాత్రమేనని చెప్పారు. ప్రైవేటు మిల్లుల్లో రూ.1,267 కోట్ల మేరకు ఇవ్వాల్సి ఉందన్నారు. రైతులకు బకాయిలు త్వరగా అందించాలని ప్రభుత్వం పలుమార్లు కోరిందని తెలిపారు. ఈ దిశగా త్వరలోనే తగిన చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. చెరకు మద్దతు ధరను పెంచడానికి ప్రస్తుతం అవకాశం లేదని స్పష్టం చేశారు.

## మహిళల మూఢనమ్మకం

బళ్లారి : మహిళల మంగళసూత్రంలోని పగడాలను పగలగొట్టి శుభ్రం చేసి, మళ్లీ వేసుకోవాలి.. లేకుంటే చెడు జరుగుతుందన్న వదంతులు బుధవారం జిల్లా వ్యాప్తంగా విస్తరించాయి. మహిళల మెడలోని తాళిబొట్టుకు ఇరువైపులా ఉన్న ఎర్రటి పగడాలను పగలగొట్టి, తాళి బొట్లను శుభ్రం చేసి పూసలతో కుట్టుకుని మెడలో వేసుకుంటే మంచి జరుగుతుందని ప్రచారం జరిగింది. దీంతో మహిళలు మూఢనమ్మకంతో అదే పనిలో నిమగ్నమయ్యారు. పురుషుల మొలతాడును బయటకు తీసి నీటిలో శుభ్రం చేసుకోవాలని కూడా వదంతి వ్యాపించింది. దీన్ని పురుషులు నమ్మకపోయినా ఇంట్లో మహిళల ఒత్తిడికి కొందరు ఆ పని చేశారు. సామాజిక మాధ్యమంలో వచ్చిన ఈ వదంతికి చాలామంది ప్రభావితులయ్యారు.

### మొదటి పేజీ తరువాయి

## హైకోర్టులోనే తేల్చుకోండి : సుప్రీం

తరఫున న్యాయవాదులు న్యాయస్థా నానికి చెప్పారు. దీంతో ఆ క్షమాపణ లేఖను ఇప్పుడు ఇవ్వగలుగుతారా? అని రోజా న్యాయవాదులను సుప్రీంకోర్టు అడగగా.. రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదికి ఈ రోజు న్యాయస్థానం సమక్షంలోనే లేఖ అందజేశారు. ఈ లేఖను సంబధిత శాఖలు, అధికారులకు పంపాలని ఈ సందర్భంగా న్యాయస్థానం ఆదేశించింది. హైకోర్టులో కేసు ముగిసిన తర్వాత మాత్రమే తాము విచారణకు స్వీకరిస్తామని మరోసారి స్పష్టం చేసింది.

## మహిళలపై ఎంపీ వివాదాస్పద వ్యాఖ్యలు

చేసిన ఈ వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి.

మలయాళీ చిత్ర పరిశ్రమ గురించి మీడియా అడిగిన ప్రశ్నలకు ఎంపీ ఇన్నోసెంట్ మాట్లాడుతూ.. మలయాళీ చిత్రపరిశ్రమ ప్రస్తుతం చాలా బాగుంది. ఇక్కడ కాస్టింగ్ కౌచ్ అనేదే లేదు. గతంలో లాంటి పరిస్థితులు మారాయి. ఇప్పుడు మహిళల పట్ల ఎవరైనా చెడుగా ప్రవర్తిస్తే అది వెంటనే మీడియాకు తెలిసిపోతుంది. కానీ.. మహిళలే చెడుగా ఉంటే వారు పక్కలోకి వెళ్లే అవకాశముంది అని సమాధానమిచ్చారు. ప్రసుతం ఇన్నోసెంట్ వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి.

2014లో సార్వత్రిక ఎన్నికల్లో వామపక్షాల మద్దతుతో ఇన్నోసెంట్ స్వతంత్ర ఎంపీగా గెలుపొందారు. మలయాళం మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌కు కూడా ఆయన అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు.

## మొదటి ప్రపంచ యుద్ధవీరులకు మోదీ నివాళులు

మేజర్ దల్పాత్ సింగ్ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇజ్రాయెల్ ఇద్దరు ప్రధానులు కలిసి హైఫాలోని డోర్ బీచ్‌కు వెళ్లారు. సముద్రపు నీటిలోకి దిగి కాసేపు నడుచుకుంటూ వారిద్దరూ మాట్లాడుకున్నారు. గురువారంతో ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన ముగిసింది అనంతరం ఆయన జర్మనీ ప్రయాణంఅయ్యారు. అక్కడ జులై 7,8 తేదీల్లో జరిగే జీ 20 సదస్సులో పాల్గొంటారు.

## భారత్‌కు వ్యాపించిన థిలాపియా లేక్ వైరస్

ఉత్పత్తుల ఎగుమతులు అభివృద్ధి సంస్థ (ఎంపెడా) అధికారులు ప్రకటించారు. ఈ వె%రస్ విషయంలో ఆక్వా రైతులను అప్రమత్తం చేయాలంటూ ఎంపెడా అధికారులను కేంద్రం ఆదేశించింది. ఇప్పటికే ఇజ్రాయిల్, లాటిన్ అమెరికా, ఈక్విడార్, కొలంబో దేశాల్లో 80 శాతం నష్టం జరిగినట్లు అధికారులు చెప్పారు. రాష్ట్రంలో వేలాది ఎకరాల్లో ఉండగా పశ్చిమగోదావరి జిల్లాలో థిలాపియాను సుమారు 2 వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. థిలాపియా మూడు రకాలు. ఇందులో బ్లాక్ థిలాపియా పూర్వం నుంచి కొల్లేరులో లభ్యమయ్యేది. దీనికి పెద్దగా విలువ లేకపోవడంతో అమెరికాకు చెందిన రెడ్‌థిలాపియా రకాన్ని దిగుమతి చేసుకుని సాగు ప్రారంభించారు. కొంత కాలం కిందట ఎంపెడా ఫిలిఫైన్స్ నుంచి గ్రేథిలాపియా రకాన్ని దిగుమతి చేసుకుని వాటి పిల్లల్ని ఉత్పత్తి చేసే కేంద్రం (హేచరీ) కృష్ణా జిల్లా కంకిపాడులో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ చేపలకు మంచి డిమాండ్ ఉండటంతో భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసే దిశగా ఎంపెడా కృషి చేస్తోంది.

లక్షణాలు ఇవీ..

థిలాపియా చేపలపై పుండ్లు పడతాయి. మొప్పలు, పొలుసులు వూడిపోతాయి. సాధారణంగా ఎర్రగా ఉండే చేప కళ్లు తెల్లగా మారిపోతాయి. మేత తినడం బాగా తగ్గిపోతుంది. కదలికలు తగ్గిపోయి చేపలు చెరువు అడుగు భాగంలోకి చేరతాయి. ఈ లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే చేపల నమూనాలను స్థానిక ఎంపెడా కార్యాలయాలకు తీసుకెళ్లాలని భీమవరం ఎంపెడా ఏడీ డాక్టర్ పి.శ్రీనివాసులు సూచించారు. వాటిని తమిళనాడులోని రాజీవ్ గాంధీ సెంటర్ ఫర్ ఆక్వా కల్చర్‌కు పరీక్షలకు పంపిస్తామన్నారు.

## బెట్టుచేస్తున్న చైనా

నేపథ్యంలో చైనా అధికారి గురువారం మాట్లాడుతూ అధ్యక్షుడు జిన్‌పింగ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మధ్య ద్వైపాక్షిక సమావేశానికి వాతావరణం సరిగా లేదని చెప్పారు. సిక్కిం సెక్టర్‌లోని డోకలామ్ ప్రాంతంలో రోడ్డును నిర్మించేందుకు చైనా సైన్యానికి చెందిన ఓ బృందం ప్రయత్నించింది. భారత్-చైనా-భూటాన్ ట్రై జంక్షన్ వద్ద ఈ నిర్మాణానికి ప్రయత్నించింది. దీంతో 20 రోజుల నుంచి భారత్-చైనా మధ్య ప్రతిష్టంభన నెలకొంది. ఈ ప్రాంతాన్ని భారతదేశం డోక లా అని, భూటాన్ డోకలామ్ అని పిలుస్తాయి. అయితే ఇది డోంగ్‌లాంగ్ ప్రాంతంలో భాగమని చైనా చెప్పుకుంటోంది. భారతదేశం ఓ ప్రకటనలో భూటాన్‌కు చెందిన ఈ ప్రాంతం నుంచి వైదొలగాలని చైనాను కోరింది.

## విద్యున్మండలి విస్తరణ పనులు ప్రారంభం

విల్లివాక్కం : విద్యున్మండలి ప్రధాన కార్యాలయంలో విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. చెన్నై అన్నాసాలైలోని పది అంతస్తుల్లో మండలి ప్రధాన కార్యాలయం ఉంది. 1984లో నిర్మించిన భవనాల్లో పలుచోట్ల పగుళ్లు ఏర్పడ్డాయి. దీంతో సచివాలయంలో నామక్కల్ కవింజర్ మాలిగైలో అనుసంధాన భవనం నిర్మించిన విధంగా ఇక్కడా నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. దీనికి రూ.20 కోట్లు కేటాయిస్తూ మార్చిలో పనులు ప్రాంభించారు. ఈ నేపథ్యంలో కొత్త భవన నిర్మాణం నిమిత్తం కార్యాలయ ముఖ ద్వారంలోని భారీ కట్టడాలను మంగళవారం కూల్చివేశారు. అధికారులు, సిబ్బంది భద్రత కోసం తాత్కాలిక మార్పులు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్తు మండలి సిబ్బంది మాట్లాడుతూ వయిడలి ఛైర్మన్ సాయ్ కుమార్ ఈ పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని కోరారు. అప్పుడే ఒప్పంద సంస్థ వలలో చిక్కుకోకుండా అధికారుల బృందం అప్రమత్తతో విధులు నిర్వహిస్తుందని అభిప్రాయపడ్డారు.

విద్యున్మండలి ప్రధాన కార్యాలయం 320 అడుగుల పొడవు, 50 అడుగుల వెడల్పుతో ఉంది. ప్రస్తుతం అదనంగా 14 అడుగుల వెడల్పు, 10 అంతస్తుల అను సంధాన భవనాన్ని నిర్మిస్తున్నారు.

# సినీ పరిశ్రమను కాపాడాలి

### దర్శకుల సంఘం అధ్యక్షుడు విక్రమన్



చెన్నై : శ్రీ మణిమేఘలై క్రియేషన్స్ బ్యానరుపై తెరకెక్కుతున్న చిత్రం నాన్ యారెండ్రు నీ సొల్. కీర్తిధరణ్ హీరో. ఆయనకు జంటగా సురేఖ ఆడిపాడనుంది. ఏఎం భాస్కర్ దర్శకత్వం వహించారు. అలనాటి హాస్యనటుడు నగేష్ మనవడు గణేష్ విలన్‌గా నటిస్తున్నారు. సోనా తల్లిపాత్ర పోషిస్తున్నారు. ఆనంద్‌బాబు, పాండు, కరాటే రాజాలు ఇతర తారాగణం. జాన్ పీటర్ సంగీతం సమకూర్చారు. ఈ సినిమా పాటల విడుదల కార్యక్రమం ఇటీవల చెన్నైలో ఘనంగా జరిగింది. దర్శకుల సంఘం అధ్యక్షుడు విక్రమన్ ముఖ్య అతిథిగా గీతాల సీడీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధారణంగా ఆడియో విడుదల కార్యక్రమాలకు హాజరైతే ఆ సినిమా గురించి మాత్రమే మాట్లాడుతాను. ఇప్పుడు వినోదపు పన్ను గురించి ప్రస్తావించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెద్ద మొత్తంలో పన్ను పోతే సినిమా పరిశ్రమ నిలదొక్కుకోవడమెలా అనే ప్రశ్న మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వం వినోదపు పన్నును ఉపసంహరించుకోవాలి. అప్పుడే సినీ పరిశ్రమకు మనుగడ ఉంటుంది. గతంలో ఉన్న వినోదపు పన్నును ఉపసంహరించాలని కరుణానిధి అప్పట్లో నిర్ణయించారు.

తర్వాత జయలలిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా పరిశ్రమ సంక్షేమం కోసం దాన్ని కొనసాగించారు. అందరూ సినీ పరిశ్రమను కాపాడిన ప్రముఖులే. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పన్నుభారాన్ని మోపడం బాధాకరంగా ఉంది. వారి తరహాలోనే ముఖ్యమంత్రి పళనిస్వామి కూడా సినిమాను కాపాడాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ

ఒంగోలు : మైక్రో ఇరిగేషన్ విభాగంలో నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి.. ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఆ శాఖ పీడీ వై.విద్యాశంకర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెంది పదో తరగతి ఉత్తీరు?లైనవారు అర్హులన్నారు. 20 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు కలిగి ఉండాలన్నారు. శిక్షణ కోసం నమోదు రుసుంగా రూ.1000 చెల్లించాలన్నారు. మైక్రో ఇరిగేషన్ ఏర్పాటు, సిస్టమ్స్ నిర్వహణలో 25 రోజులపాటు సాంకేతిక శిక్షణ ఇస్తామన్నారు. జిల్లాలో ఆసక్తి కలిగిన 60 మంది నిరుద్యోగ యువకులకు శిక్షణ ఇచ్చి.. వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు మైక్రో ఇరిగేషన్ కంపెనీలు, డీలర్ల వద్ద ఒప్పంద పద్ధతిలో సాంకేతిక నిపుణులుగా పని చేయాలన్నారు. శిక్షణ కాలంలో భోజనం, వసతి కల్పిస్తామన్నారు. క్లాస్ రూం తరగతులు, 20 రోజులు క్షేత్రస్థాయి శిక్షణ ఉంటుందన్నారు. జులై, ఆగస్టు నెలల్లో మొత్తం రెండు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# విజయవాడ ప్రాంతీయ వార్తలు

# పారిశ్రామిక ప్రగతికి కాంతిరేఖ.. జెన్‌కో



ముత్తుకూరు : రాష్ట్రంలో విద్యుత్తు రంగం ఎంతో అభివ ృద్ధి సాధించింది. లోటు నుంచి మిగులులోకి చేరుకుని తాప విద్యుత్తు కేంద్రాలు ఉత్పత్తిని తాత్కాలికంగా నిలిపివేసే స్థితికి చేరాయి. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఏపీజెన్‌కో ముత్తుకూరు మండలంలోని నేలటూరులో 1600 మెగావాట్లతో రెండు యూనిట్లు నెలకొల్పింది. రెండో దశలో రూ.4276 కోట్లతో మూడో యూనిట్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. దేశంలోనే సూపర్‌క్రిటికల్ పరిజ్ఞానంతో ఏర్పాటైన తొలి థర్మల్ కేంద్రంగా ఇది పేరుపొందింది. ప్రస్తుతం డిమాండ్ లేకపోవడంతో విద్యుదుత్పత్తిని నిలిపేశారు. నెల్లూరు, చిత్తూరు జిల్లాలో రానున్న పరిశ్రమల కోసం మూడో యూనిట్ నుంచి వచ్చే 800మెగావాట్లు కీలకం కానుంది.

డిమాండు ప్రధానం

రాష్ట్రంలో డిమాండును బట్టి థర్మల్ కేంద్రాల నుంచి విద్యుత్తు సరఫరా ఉంటుంది. విజయవాడలోని వీటీపీఎస్‌లో ఏడు యూనిట్ల నుంచి మొత్తం 1260 మెగావాట్ల సామర్థ్యం కాగా 1200 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి జరుగుతోంది. కొత్తగా 800 మెగావాట్ల యూనిట్ నెలకొల్పేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కడపలోని ఆర్టీపీపీలో ఐదు యూనిట్లలో 1050 మెగావాట్ల సామర్థ్యం ఉండగా ప్రస్తుతం 420 మెగావాట్లు మాత్రమే సరఫరా చేస్తున్నారు. ఇటీవల నిర్మాణం పూర్తయిన 600 మెగావాట్ల యూనిట్‌ను సింక్రనైజ్ చేస్తున్నారు. శ్రీదామోదరం సంజీవయ్య థర్మల్ కేంద్రం (కృష్ణపట్నం) నుంచి పవర్‌గ్రిడ్ డిమాండు లేకపోవడంతో యూనిట్లను నిలిపేశారు. దీనికి ప్రధాన కారణం 800 మెగావాట్లు సౌర విద్యుత్తు, 2200 మెగావాట్ల పవన విద్యుత్తును గ్రిడ్‌కు అనుసంధానించడమే. దీనికి తోడు ఖరీఫ్‌లో మెట్ట పంటలు ఎక్కువగా వేయడం, వర్షాలు కురవడంతో థర్మల్ విద్యుత్తు అవసరం రాలేదు.

ఎస్‌డీఎస్‌టీపీఎస్ అనుకూల అంశాలు

జిల్లాలోని పరిశ్రమలతోపాటు చిత్తూరులోని ప్రత్యేక ఆర్థిక మండలిలో పరిశ్రమలకు శ్రీదామోదరం సంజీవయ్య థర్మల్ కేంద్ర మూడో యూనిట్ నుంచి విద్యుత్తును అందించనున్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి బాయిలర్, టర్బైన్ పనులు పూర్తి చేయాలన్నదే జెన్‌కో లక్ష్యం. అనంతరం ఆరునెలల్లో సింక్రనైజ్ చేసి విద్యుత్తు సరఫరా చేయనున్నారు. చెన్నై-బెంగళూరు, వైజాగ్-చెన్నై నడవాలలో కొత్త ప్రాజెక్టులు రానున్నాయి. సదరన్ పవర్‌గ్రిడ్ సమీపంలో ఎస్‌డీఎస్‌టీపీఎస్ ఉండటంతో పరిశ్రమల అవసరాలకు విద్యుత్తు లోటుండదు. వీటీపీఎస్, ఆర్టీపీపీలకు అవసరమైన బొగ్గు రైల్వే వ్యాగన్లలో రవాణా కావాల్సిందే. దీనికి మాత్రం ఒడిషాలోని తాల్చేరు నుంచి పారాదీప్ పోర్టుకు అక్కడి నుంచి నౌకల ద్వారా క ృష?పట్నం ఓడరేవుకు చేరుతుంది. కన్వేయరు గొలుసు ద్వారా జెన్‌కోకు రవాణా కావడంతో వ్యయభారం కూడా తగ్గుతుంది.

వ్యయం పెరిగే అవకాశం లేదు

విద్యుత్తు కేంద్ర రెండు యూనిట్ల నిర్మాణ వ్యయం గతంలో రెట్టింపయ్యింది. రూ.8,432 కోట్ల అంచనాలుండగా నిర్మాణం పూర్తయ్యే నాటికి రూ.10,450 కోట్లయ్యింది. ఒక మెగావాట్ రూ.5.27 కోట్లుండగా రూ.6.53 కోట్లకు చేరింది. మొత్తం రూ.2,018 కోట్లు పెరిగింది. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం ధర మార్పులేని విధానం (ప్రైస్ వేరియేషన్ క్లాస్) అమలు వల్ల వ్యయం తేడా రాదు. ప్రాజెక్టులోని 50 ఎకరాల్లోనే దీనిని నెలకొల్పడం వల్ల అదనంగా భూసేకరణ అవసరం లేదు.

## విద్యుత్తు చౌర్యంపై విస్తృత దాడులు

ఒంగోలు : విద్యుత్తుశాఖ అధికారులు విద్యుత్తు చౌర్యంపై విస్తృత దాడులు నిర్వహించారు. ఎస్పీడీసీఎల్ సీఎండీ హెచ్.వై. దొర, విజిలెన్సు జేఎండీ ఉమాపతి ఆదేశాల మేరకు సర్కిల్ ఎస్ఈ ఎన్‌వీఎస్ సుబ్బరాజు పర్యవేక్షణలో ఈ దాడులు జరిగాయి. ఒంగోలు, కందుకూరు, చీరాల, అద్దంకి, కనిగిరి, మార్కాపురం డివిజన్లకు చెందిన 101 మంది అధికారులు, 50 మంది సిబ్బంది బృందాలుగా విడిపోయి దాడులు చేశారు. విద్యుత్తు తీగకు కొక్కాలను తగిలించి విద్యుత్తు చౌర్యం చేస్తున్న 62 మంది, మీటరు నుంచి బైపాస్ చేసి విద్యుత్తు వాడుకుంటున్న ముగ్గురు, ఒక కేటగిరీలో ఉండి.. వేరొక కేటగిరీలో విద్యుత్తు వాడుకుంటున్న అయిదుగురు, అదనపు లోడు వాడుకుంటున్న 203 మందిపై కేసులు నమోదు చేశారు. మొత్తం 273 కేసులకు రూ.5.04 లక్షల అపరాధ రుసుము విధించారు. ఇలాంటి ఆకస్మిక దాడులను మున్ముందు కూడా నిర్వహిస్తామని ఎస్ఈ సుబ్బరాజు తెలిపారు. దాడుల్లో సీఐ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు నాటికి ఎన్టీఆర్ ఇళ్లు

ఎమ్మిగనూరు: ఆదోని డివిజన్‌లో ఎన్టీఆర్ గ ృహనిర్మాణ పథకం కింద 5,455 ఇళ్లు మంజూరయ్యాయని ఆదోని హౌసింగ్ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి గురువారం తెలిపారు. పట్టణంలోని వివిధ గృహాల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ పథకం కింద ఆదోని డివిజన్‌కు రూ.81.82 కోట్లు మంజూరైన

ట్లు తెలిపారు. ఇప్పటికే 521 ఇళ్లు పూర్తిచేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం 3,582 ఇళ్ల పునాదుల పనులు జరుగుతున్నాయని తెలిపారు. లబ్ధిదారులు త్వరగా ఇళ్లు నిర్మాణ పనులు పూర్తిచేసుకుంటే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సెప్టెంబరు ఆఖరు నాటికి అన్ని ఇళ్లు నిర్మించుకోవాలని కోరారు.

### ఉక్కు పరిశ్రమకు

## రూ.7 కోట్లతో రహదారుల ఏర్పాటు

ఓర్వకల్లు : ఓర్వకల్లు మండలంలోని గుట్టపాడులో నెలకొల్పనున్న ఉక్కు పరిశ్రమకు రూ.7 కోట్లతో రహదారుల ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయని జిల్లా సంయుక్త సర్వోన్న తాధికారి ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. పనులు ప్రారంభించి పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. జేసీ ఓర్వకల్లును సందర్శించి అంతర్గత రహదారులకు సంబంధించిన భూములను పరిశీలించారు. గుట్టపాడు వద్ద పరిశ్రమ ఏర్పాటుకు యాజమాన్యం 400 ఎకరాలు కావాలని ప్రతిపాదించగా 300 ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయన్నారు. ఓర్వకల్లులోని గౌరుచరిత కాలనీ సమీపం నుంచి పరిశ్రమ వరకు 12.10 ఎకరాల్లో రెండు కిలోమీటర్ల మేర అంతర్గత రహదారులను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అందులో 2.20 ఎకరాలు సాగులో ఉన్న భూమిగా గుర్తించామన్నారు.

వీటికి సంబం ధించిన నివేదికలను సిద్ధం చేసి తమకు పంపాలని తహసీల్దారు శ్రీనాథ్‌ను జేసీ ఆదేశిం చారు. సాగులో ఉన్న భూ యజమానులకు త్వరలో పరిహారం అందజేస్తామన్నారు. ఆయన వెంట కర్నూలు ఆర్డీవో హుసేన్‌సాహెబ్, వీఆర్వో మహబూబ్‌బాషా, వీఆర్ఏలు ఉన్నారు.

## ఆస్తిలో వాటా ఇవ్వలేదని ఆత్మహత్యా యత్నం

ఆలూరు : మామ తన ఆస్తిలో తన భర్తకు వాటా ఇవ్వలేదనే మనస్థాపంతో ఒక మహిళ పిల్లలకు పురుగుమందు తాగించి తానూ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన హొలగుండ మండలం సులువాయి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పెద్దహుస్సేన్‌సాబ్, ఫాతిమా దంపతులకు ముగ్గురు కూతుళ్లు, ఒక్క కుమారుడు ఉన్నారు. హుస్సేన్‌సాబ్‌కు 20 ఎకరాల భూమి ఉంది. తాను సంపాదించిన ఆస్తిలో కుమారుడైన వన్నూరుసాబ్‌కు భాగమివ్వనని చెప్పడంతో వారి మధ్య గత రెండ్రోజులుగా వాగ్వాదం చోటుచేసుకుంది.

ఈ వివాదంపై తండ్రి పెద్ద హుస్సేన్‌సాబ్ హొలగుండ పోలీసు స్టేషన్‌లో కొడుకు, కోడలిపై ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఇద్దరినీ పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన కోడలు గురువారం తన ఇద్దరు పిల్లలకు పురుగుమందు తాగించి తానూ తీసుకొని ఆత్మ హత్యాయత్నానికి పాల్పడింది. అంతే కాకుండా పొలంలో వ్యవసాయ పనులు చేస్తున్న భర్తకు సైతం అన్నంలో పురుగుమందు కలిపి పంపింది.

వాసన గుర్తు పట్టిన భర్త వెంటనే ఇంటికి వచ్చి భార్యను నిలదీశాడు. విషయాన్ని చెప్పడంతో హుటాహుటిన ముగ్గురినీ ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్సను అందించారు. వారి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న ఆలూరు పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

## ఎస్సీ వర్గీకరణ పోరాటం ఆగదు

కోసిగి: రాష్ట్రంలో ఉండే ఎస్సీలను వర్గీకరణ చేసేంత వరకు పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గప్ప, మండల అధ్యక్షుడు నాగరాజులు అన్నారు. గురువారం వారు కోసిగిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ..

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలను కేవలం రాజకీయ లబ్ధి కోసమే వాడు కుంటుందని, వారి అభివ ృద్ధిలో పూర్తిగా విఫల మైందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఎస్సీలను వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా ఎస్సీలను పట్టించుకోకపోవడం విడ్డూ రమని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7న అమరావతిలో మాదిగ మంద కృష్ణ ఆధ్వర్యంలో కురుక్షేత్రం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

అనంతరం ఆ సంఘం నాయకులతో కలిసి కురుక్షేత్ర సభకు బయల్దేరారు.

ఇందులో ఎమ్మార్పీఎస్ నాయ కులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రణాళికతో ఉత్తమ ఫలితాలు

### సమీక్షా సమావేశంలో డీవీఈవో వెంకయ్య

నెల్లూరు : ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలలు, ప్రైవేటు కళాశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని డీవీఈవో భీమా వెంకయ్య పేర్కొన్నారు. నగరంలోని జిల్లా వృత్తి విద్యా శాఖా ధికారి కార్యాలయంలో ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపళ్లతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశాల సంఖ్య పెంచాలని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్దం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు శనివారం యోగా తరగతులు తప్పక నిర్వహించాలని ఆదేశించారు. సమయ పాలన విధిగా పాటించాలని, రికార్డులు నిర్వహణ సక్రమంగా ఉండా లన్నారు.ప్రతి కళాశాలలో 'వనం మనం' కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐవో ఎన్.బాబూజాకబ్, వ ృత్తివిధ్యాధికారి శేషయ్య, ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి : పి.డి. ప్రశాంతి

నెల్లూరు : జిల్లాలో ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయా పరిధిలోని సి.డి.పి.ఒ.లు, సూపర్‌వైజర్లు తనిఖీలు నిరంతరంగా చేయాల్సిందేనని ఐ.సి.డి.ఎస్. పి.డి. ప్రశాంతి పేర్కొన్నారు. నెల్లూరు ఐ.సి.డి.ఎస్. కార్యాలయంలో సి.డి.పి.ఒ.లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీలు చేయడం ద్వారా కార్యకర్తలు, సహాయకులు కచ్చితంగా పనిచేయడంతోపాటు, కేంద్రాలను శుభ్రంగా ఉంచుకుంటారన్నారు. సక్రమంగా లేని కేంద్రాలపై నివేదికలు సమర్పించాలన్నారు. అలాగే హాజరు తక్కువగా ఉండి, ఎక్కువగా నమోదు చేయకుండా చూడాలన్నారు. దీంతో విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందన్నారు. వీటితోపాటు అన్న అమ ృతహస్తం వందశాతం అమలు చేయాల్సిందిగా సూచించారు. గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహార వివరాలను సూపర్‌వైజర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సి.డి.పి.ఒ.లు ప్రతి రోజు అయిదారు కేంద్రాలను తనిఖీలు చేయాలని, సూపర్‌వైజర్లు అయితే తమ పరిధిలోని అన్ని కేంద్రాలను తనిఖీలు చేయాలన్నారు. ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సి.డి.పి.ఒ.లు, ఇ.ఒ. చర్మిష్టా తదితరులు పాల్గొన్నారు.

## మురుగుకాలువ పూడికతీత పనులు ప్రారంభం

ఆదోని మార్కెట్: ఆదోని పట్టణంలోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో మురుగు కాలువల్లో పూడికతీత పనులను గురువారం పురపాలక సంఘం కమిషనర్ రామలింగేశ్వర్ ప్రారంభించారు. ఆవు-దూడ వంక, ఎర్ర వంకలలో జేసీబీ యంత్రాల సహాయంతో పూడిక తొలగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. దీంతోపాటు పట్టణంలో 220కిలోమీటర్ల పొడవున్న మురుగుకాల్వలను శుభ్రం చేయిస్తున్నామని కమిషనర్ తెలిపారు. రాబోయే వర్షాకాలంలో ముంపు కష్టాలు ఉండబోవని పట్టణవాసులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఈయన వెంట ఎమ్ఈ విశ్వనాథ్, డిప్యూటీ ఇంజినీర్ వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంజీవరాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

## మోసపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

కోసిగి: నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతులకు పరిహారం అందించాలని రైతు సంఘం నాయకుడు రాముడు అన్నారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద ఆ సంఘం నాయకులతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలం మొత్తమ్మీద 500 ఎకరాల వరకు నకిలీ పత్తివిత్తనాలతో రైతులు భారీగా నష్టపోయారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి యాజమాన్యంపై చర్యలు తీసుకొని రైతులకు పరిహారం అందజేయాలని కోరారు.

## లోక్‌అదాలత్‌ను వినియోగించుకోవాలి

ఎమ్మిగనూరు: ఈనెల 8న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయమూర్తి అనుపమా చక్రవర్తి అన్నారు. గురువారం ఎమ్మిగనూరు పట్టణంలోని కోర్టులో సమావేశ మందిరంలో ఆయా శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజీ మార్గంలో కేసులను పరిష్కరం చేసుకోవాలనుకునే వారికి ఇది చక్కని అవకాశమని అన్నారు. దీనివల్ల కక్షిదారుల, కోర్టుల సమయం ఆదా అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం 8న జిల్లాలోని అన్ని కోర్టుల్లో జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మిగనూరు జూనియర్ సివిల్ జడ్జి వాసుదేవ్, ఎమ్మిగనూరు సీఐ ప్రసాద్, మంత్రాలయం సీఐ రఘు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మి నారాయణరెడ్డి, కార్యదర్శి గురురాజారావు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## తపాలాశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

కర్నూలు : గాంధీ జయంతిని పురస్కరించుకొని భారత తపాలా శాఖ ఇన్‌లాండ్ లెటర్, ఎన్వలప్ కవర్ విశిష్టత గురించి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు కర్నూలు ప్రధాన తపాలా పర్యవేక్షకులు కె.వి.సుబ్బా రావు తెలిపారు.

అభ్యర్థులు తెల్ల కాగితంపై వెయ్యి పదాలకు మించకుండా వ్యాసం రాసి ఈనెల 27 నుంచి ఆగస్టు 15వ తేదీలోగా చీఫ్ పోస్ట్‌మాస్టర్, ఏపీ సర్కిల్, విజయవాడ కార్యాలయానికి పంపాలన్నారు. సర్కిల్‌లో ప్రథమ బహుమతి రూ.25వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ స్థానికి రూ.5వేలు, జాతీయస్థాయిలో ప్రథమ బహుమతికి రూ.50 వేలు, ద్వితీయ బహుమతికి రూ.25వేలు, త ృతీయ బహుమతి రూ.10వేలుగా నిర?యించారు.

వివరాలకు సమీపంలోని తపాల కార్యాలయాలను సంప్రదించాలన్నారు.

## విలువిద్య ఎంపిక పోటీలు ప్రారంభం

కర్నూలు: స్థానిక డీఎస్ఏ క్రీడా మైదానంలో విలువిద్య జిల్లా ఎంపిక పోటీలను గురువారం ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ వైద్యులు డా.శంకర్ శర్మ, విలువిద్య సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. డా.శంకర్ శర్మ మాట్లాడుతూ..

విలు విద్య సాధన చేస్తే చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత పెరుగు తుందన్నారు. జిల్లా జట్లకు ఎంపికైన క్రీడా కారులు ఈ నెల 8,9తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి పతకాలను తీసుకు రావాలని కోరారు. గెలుపు ఆత్మ విశ్వా సాన్ని నింపుతుందని, ఓటమి పాలైన వారు కుంగి పోకుండావిజయానికిబాటలు వేయాలని సూచించారు.

## గుడికల్ చెరువును పరిశీలించిన అధికారులు

ఎమ్మిగనూరు: గుడికల్ చెరువులో అడుగంటిన నీటిమట్టాన్ని కౌన్సిల్ సభ్యులు, పురపాలక సంఘం అధికారులు గురువారం పరిశీలించారు. చెరువులోని అడుగంటిన నీటి మట్టాన్ని మోటర్ల ద్వారా పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పురపాలకసంఘం ఉపాధ్యక్షుడు కొండయ్య చౌదరి మాట్లాడుతూ.. తుంగభద్ర దిగువ కాలువకు నీరు విడుదలయ్యే వరకు పట్టణ ప్రజలకు రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తాగునీటిని వ ృథా చేయరాదని కోరారు. ఆయన వెంట రఘునాథరెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, రంగస్వామిగౌడ్, దాదాసాహెబ్‌తదితరులు ఉన్నారు.

## విద్యార్థినులపై ఉపాధ్యాయుల జులుం

### విచారణకు వచ్చిన ప్రాంతీయ ఉప కార్యదర్శి

కావలి : అక్షరాలు నేర్చుకుని విజ్ఞానవంతులుగా పిల్లలను తీర్చిదిద్దాలని ఎంతో ఆశగా తల్లిదండ్రులు పాఠశాలకు పంపిస్తే అక్కడ ఉపాధ్యాయుల వేధింపులకు గురవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ సంఘటన కావలి మండల పరిధిలోని తుమ్మలపెంట గురుకుల పాఠశాలలో జరిగింది.

విద్యార్థినుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఈ విద్యాలయం ప్రాంతీయ ఉప కార్యదర్శి డీవీ వెంగయ్య పాఠశాలలో విచారణ నిర్వహించారు. విద్యార్థినుల సమస్యల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల తల్లిదండ్రులు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో నీటి వసతి సక్రమంగా లేనం దున పాఠశాలకు ఆలస్యం కావడంతో విద్యార్థినులను ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కర్రతో కొట్టారని వారు తెలిపారు. వివిధ దూర ప్రాంతాల నుంచి 5వ తరగతి చదివే విద్యార్థినులను ఈ పాఠశాలలో చేర్పించామన్నారు. కాని ఇక్కడ ఉపాధ్యాయులు విద్యార్థినిలను శారీరకంగా దండన చేయడం చాలా బాధాకర మన్నారు. పిల్లలు పాఠశాల అంటే భయపడే పరిస్థితి నెలకొందని ఈ పాఠశాల మాకొద్దుబాబోయి అంటున్న పరిస్థితికి కనిపించడం చాలా దారుణమన్నారు.

స్పందించిన గురుకుల విద్యాలయం ప్రాంతీయ ఉప కార్యదర్శి డీవీ వెంగయ్య మాట్లాడుతూ విద్యార్థినులకు విద్యా బుద్ధులు నేర్పించ వలసిన ఉపాధ్యాయులు శారీరక దండన చేయడం నేరమన్నారు. అనంతరం ఆ సంఘటకు బాధ్యులైన ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చిన్నారులను కొట్టడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విజయభాను
## సంపాదకీయం

## సమతుల్యతను కాపాడుకోవాలి

భారత్ విధానం అనుకూలంగా లేనప్పటికీ ఇజ్రాయెల్ పరిస్థితిని అర్థం చేసుకున్నదే తప్ప ద్వేష భావన పెంచుకోలేదు. కాలం కలిసివచ్చే వరకు ఎదురు చూసింది. భారత్ ఎప్పటికైనా తమవైపు వస్తుందనే ధోరణితో వ్యవహరించింది. భారత్‌కు ఎప్పుడు అపద వచ్చినా ఆదుకున్నది. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు ఆయుధాలు సరఫరా చేసింది. బంగ్లాయుద్ధ సమయంలో రహస్యంగా ఆయుధ సామాగ్రి అందజేసింది. కార్గిల్ ఘర్షణ సందర్భంగా కూడా తోడ్పడింది. డెబ్బయి ఏండ్ల పాటు పరిస్థితుల వల్ల అంటీముట్టనట్టు ఉన్నా, లోపాయికారిగా రెండు దేశాల నాయకత్వాల మధ్య సదవగాహన కొనసాగింది.

ఇజ్రాయెల్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీకి ఊహించినరీతిలోనే ఘన స్వాగతం లభించింది. చాలాకాలం తరువాత దగ్గరి చుట్టం వస్తే కనిపించే సంబురం ఆ దేశంలో వ్యక్తమైంది. ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతాన్యహు లాంఛనాలను పక్కనపెట్టి పోప్‌ను, అమెరికా అధ్యక్షుడిని ఆహ్వానించే మాదిరిగా మోదీని కూడా విమానాశ్రయానికి వెళ్ళి స్వాగతం పలికారు. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసి, ప్రపంచీకరణ ప్రారంభమైన తరువాత భారత్ అమెరికా శిబిరం వైపు అడుగులు వేస్తున్న క్రమంలో ప్రధాని మోదీ ఇజ్రాయెల్‌లో అడుగుపెట్టారు. ఇజ్రాయెల్ దేశం స్థాపించుకున్న నాటినుంచి భారత ప్రధాని ఆ దేశానికి వెళ్ళడం ఇదే మొదటిసారి. అరబ్బు దేశాలతో సత్సంబంధాలు, ఇజ్రాయెల్‌తో దోస్తీ అనే రెండు అంశాలను విడదీసి చూడాలని వైఖరికి రావడానికి భారత్‌కు చాలాకాలం పట్టింది. 1992లో ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు నెలకొల్పుకున్న నాటినుంచి అరబ్బు దేశాలను నొప్పించకుండా భారత ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించింది. భారీ ప్రచారం లేకుండానే ఇజ్రాయెల్‌తో రక్షణ సామాగ్రి కొనుగోలు ఒప్పందాలు కుదుర్చుకున్నది. ఇప్పుడు ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా ఇతర రంగాలలో సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి ఏడు ఒప్పందాలు కుదిరాయి. అంతరిక్ష రంగానికి సంబంధించి మూడు ఒప్పందాలు కుదిరాయి. సాంకేతిక పరిశోధనలు, మంచినీరు, పారిశుద్ధ్యం, వ్యవసాయ రంగాలలో ఒప్పందాలు కుదిరాయి. రెండు దేశాల మధ్య గాఢానుబంధానికి ఈ పర్యటన తొలి అడుగు మాత్రమే.

భారతీయులకు, యూదులకు మధ్య చారిత్రక వైషమ్యం ఏమీ లేదు. పైగా యూదులకు అటు యూరప్‌లోనూ, ఇటు ఇస్లామిక్ దేశాలలోనూ చేదు అనుభవాలున్నాయి. ఇతర సమాజాలలో ఇక్కట్లపాలైన యూదులు భారత దేశంలో ఆశ్రయం పొందారు. భారతీయ సమాజం వారి పట్ల ఎటువంటి వివక్ష చూపకుండా అక్కున చేర్చుకున్నది. ఈ విషయాన్ని ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా గుర్తుచేసుకున్నారు. యూరప్‌లో యూదులు అనుభవించిన బాధల పట్ల నెహ్రూ సానుభూతి చూపించారు. యూదుల పోరాడిన ఇజ్రాయెల్ స్థాపకుడు, మొదటి ప్రధాని డేవి డ్ బెన్ గురియన్ ప్రధాని నెహ్రూకు మంచి మిత్రుడు. అయినప్పటికీ 1948లో ఇజ్రాయెల్ ఏర్పడిన తరువాత రెండేండ్లకుగాని ఆ దేశాన్ని భారత్ గుర్తించలేదు. రెండు దేశాల మధ్య అనేక సారూప్యాలు ఉన్నప్పటికీ ప్రపంచ రాజకీయ పోకడలు రెండింటి మధ్య విభజన రేఖ ను గీసిపెట్టాయి. అప్పుడే స్వాతంత్ర్యం పొందుతున్న ఆసియా, ఆఫ్రికా దేశాలకు దిక్సూచిగా ఉన్న భారత్ తమ వైపు ఉండాలని ఇజ్రాయెల్ కోరుకున్నది. ఐన్‌స్టీన్ వంటి పెద్ద మనుషులు ఒప్పించడానికి ప్రయత్నించినప్పటికీ, భారత్ ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు పెట్టుకోలేదు. యూదుల కష్టాలు తీరవలసిందే, అది పాలస్తీనీయుల దుఃఖానికి దారి తీయకూడదనే నైతిక విధానానికి నెహ్రూ కట్టుబడి ఉన్నారు. అరబ్బు దేశాలతో సంబంధాలు చెడవద్దనే వాస్తవిక దృక్పథం కూడా నెహ్రూ విధానాన్ని ప్రభావితం చేసింది.

ఇందిరాగాంధీ హయాం లో భారత్ పూర్తిగా సోవియెట్ శిబిరం వైపుగా మొగ్గడంతో ఇజ్రాయెల్‌తో సత్సంబంధాలు నెలకొల్పుకోవడానికి అవకాశమే లేకపోయింది. భారత కార్మికులు అనేకమంది అరబ్బు దేశాలలో జీవనోపాధి పొందడం, ఇంధన వనరుల కోసం ఆ దేశాలపై ఆధారపడవలసి రావడం కూడా ఇజ్రాయెల్‌ను దూరం పెట్టడానికి కారణం. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసే వరకు ఇదే విధానం కొనసాగింది.

నైతికంగా ఆలోచిస్తే ఇజ్రాయెల్‌తో దోస్తీ బలపడినప్పటికీ, పాలస్తీనా ప్రజలకు అన్యాయం జరుగకూడదనే నైతిక సూత్రానికి ఇప్పటికీ భారత్ కట్టుబడే ఉన్నది.

ఇజ్రాయెల్‌తో అనుబంధాన్ని మన అభివృద్ధికి ఉపయోగించుకోవడంతో పాటు, దౌత్య రంగంలో సమ తుల్యతను కూడా కాపాడుకోవాలె.

# వణేనూరులో భాజపా అభ్యర్థి విజయం



బళ్లారి : బళ్లారి తాలూకా కొర్లగుంది జిల్లాపంచాయతీ పరిధిలోని వణేనూరు తాలూకాపంచాయతీకి జరిగిన ఉప ఎన్నికలో భాజపా అభ్యర్థి బసవనగౌడ, అధికార కాంగ్రెస్ అభ్యర్థిపై 1,039 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఏడాది క్రితం జరిగిన తాలూకాపంచాయతీ ఎన్నికల్లో వణేనూరు టీపీ క్షేత్రం నుంచి గెలుపొందిన కాంగ్రెస్ సభ్యుడు పి.వీరేష్‌గౌడ మృతి చెందడంతో ఎన్నిక జరిగింది. కాంగ్రెస్ తరపున వీరేష్‌గౌడ సోదరుడు విజయకుమార్, భాజపా నుంచి బసవనగౌడలు తలపడ్డారు. ఈ నెల 3న ఎన్నిక జరిగింది. మొత్తం 6,114 మంది ఓటర్లు ఉండగా, 4,729 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. బుధవారం ఉదయం బళ్లారి తహసీల్దార్ కార్యాలయంలో ఓట్ల లెక్కింపు నిర్వహించారు. మొదటి రౌండ్ నుంచి భాజపా అభ్యర్థి బసవనగౌడ ఆధిక్యం సాధించారు. భాజపా అభ్యర్థి బసవనగౌడకు 2,866, కాంగ్రెస్ అభ్యర్థి విజయకుమార్‌కు 1,827 ఓట్లు పడ్డాయి. 74 ఓట్లు చెల్లలేదు. కాంగ్రెస్ అభ్యర్థిపై భాజపా అభ్యర్థి బసవనగౌడ 1,039 ఓట్ల ఆధిక్యం సంపాదించడంతో భాజపా నేతలు గురులింగన గౌడ, తిమ్మారెడ్డి, ఓబులేష్, ఇతర నేతలు, కార్యకర్తలు గడిగి చెన్నప్ప కూడలికి చేరుకుని బాణసంచా పేల్చి విజయోత్సవం నిర్వహించారు. ఈ గెలుపు వచ్చే విధానసభ ఎన్నికల్లో భాజపా అభ్యర్థి విజయానికి దిక్సూచి అని పేర్కొన్నారు.

వణేనూరు తాలూకా పంచాయతీ బరిలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవడానికి జిల్లా బాధ్య మంత్రి సంతోష్ ఎస్.లాడ్, గ్రామీణ శాసనసభ్యుడు ఎన్.వై.గోపాల కృష్ణలు ప్రచారం చేశారు. అయినా భాజపా అభ్యర్థి బసవనగౌడ 1,039 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందడంతో వారికి ముఖభంగం కలిగింది. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికల్లో తాలూకా పంచాయతీ సభ్యుడ్ని గెలిపించుకోలేకపోవడం కాంగ్రెస్‌లో చర్చనీయాంశమైంది. ఎన్నికలకు మూడు రోజుల ముందు మంత్రి సంతోష్ ఎస్.లాడ్, శాసనసభ్యుడు ఎన్.వై.గోపాలకృష్ణలు క్షేత్రం పరిధిలో వచ్చే వణేనూరు, బాణాపుర, మసీదుపురం, కొటిగెనహళ్, గోటూరు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి అభ్యర్థి విజయానికి వ్యూహరచన చేసినా ప్రయోజనం లేకపోయింది.

డీసీసీ అర్బన్ అధ్యక్షుడు జె.ఎస్.ఆంజనేయులు, గ్రామీణ నియోజకవర్గంలో మంచి పట్టున్న మాజీ శాసనసభ్యుడు నారా సూర్యనారాయ ణరెడ్డి, మాజీ మంత్రి దివాకర్‌బాబులు ప్రచారానికి దూరంగా ఉండి పోయారు. మంత్రి అన్నీ తానే అయి ప్రచారం చేయడంతో పార్టీలో భిన్నాభిప్రాయాలు చోటు చేసుకున్నాయని, ఈ కారణంగా అభ్యర్థి ఓటమి పాలయ్యారని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నారు.

# మెట్రో ప్రయాణికులకు ఉచిత సైకిల్ సేవలు

చెన్నై : మహా నగరంలోని పౌర రవాణా సేవల్లో మణిహారంగా ఉన్న మెట్రోరైలు తమ ప్రయాణికులకు త్వరలో ఉచిత సైకిల్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. తొలి విడతగా ఆగస్టులో కొన్ని స్టేషన్లలో ప్రారంభించనుంది. అవసరం మేరకు దశలవారీగా ఇతర స్టేషన్లకూ విస్తరించడానికి చర్యలు చేపడుతోంది. చెన్నైలో మెట్రోరైలు ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే కోయంబేడు నుంచి విమానాశ్రయం వరకు మెట్రోరైలు సేవలు అందుబాటులో ఉన్నాయి. స్టేషన్ల నుంచి సమీప ప్రాంతాలకు వెళ్లి వెంటనే తిరుగు ప్రయాణమయ్యేలా వీటిని ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు కొచ్చిలోని మెట్రోరైలు సంస్థ ప్రవేశపెట్టిన విధానాన్ని ఆచరించనున్నారు. ప్రతి స్టేషన్‌కు తొలివిడతగా పది చొప్పున 70 సైకిళ్లను ఉచితంగా అందించడానికి కేరళలోని కొచ్చికి చెందిన ఆది సైకిల్ క్లబ్ ముందుకు వచ్చింది. ఆగస్టు నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానుంది.. సైకిల్ అవసరమయ్యే ప్రయాణికులు తమ గురించిన వివరాలను నిర్దేశిత నంబరుకు సంక్షిప్త సందేశం (ఎస్సెమ్మెస్) పంపి, పేరు నమోదు చేసుకోవాలి. పరిశీలిం చిన తర్వాత ప్రయాణికుల సెల్‌ఫోన్‌కు సమాధానం వస్తుంది. మెట్రో స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటైన సైకిల్ స్టాండ్ సిబ్బందికి దానిని చూపించి సైకిల్‌ను పొందాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా ఫొటో గుర్తింపు కార్డు నకలును ప్రయాణికుడు అందించాల్సి ఉంది. పని ముగిసిన తర్వాత సైకిల్‌ను తిరిగి అదే స్టేషన్‌లో తిరిగి అప్పగించాల్సిన ఆవశ్యకత లేదు. సైకిల్ సేవలు అమల్లో ఉన్న నగరంలోని ఇతర మెట్రో స్టేషన్లలోనూ ఆ సైకిల్‌ను అప్పగించవచ్చు.

# సకల వసతుల విద్యా ప్రాంగణం!
## ప్రత్యేకత చాటుతున్న కొడుంగైయూరు కార్పొరేషన్ బడి



చెన్నై :ఉత్తర చెన్నైలోని కొడుంగైయూరులో ఉన్న కార్పొరేషన్ పాఠశాల ప్రయివేటు విద్యాసంస్థలకు ఏ మాత్రం తీసిపోకుండా మౌలిక సదుపాయాలను సంతరించుకుంది. ఈ బడిలో బయోమెట్రిక్ హాజరు విధానం, ఏసీ తరగతులు, గ్రంథాలయం, సీసీటీవీలు వంటి అధునాతన వసతులు కల్పించారు. 1999లో ప్రారంభమైన ఈ పాఠశాలలో అనేకమంది విద్యార్థులు చేరడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. తొలి రోజుల్లో పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు అధికారులు, సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఇక్కడి వసతులను వివరించారు. ఉపాధ్యాయుల విరాళంతోపాటు స్నేహితులు, స్థానికుల నగదు సాయంతో వాటిని మెరుగుపరిచామని పాఠశాల ప్రిన్సిపల్ మునిరామయ్య పేర్కొన్నారు. ఉపాధ్యా యుడు పీకే ఇలమారన్ నిర్విరామ కృషి చేసి ఇలా తీర్చిదిద్దారని తెలిపారు. పాఠ శాలలోని ఇతర సిబ్బంది కూడా కలిసి కట్టుగా పని చేయడంతో వసతులు బాగా సమకూరాయన్నారు. ప్రతి తరగతిలో సీసీ కెమెరాలున్నాయి. వార్తలను వీక్షించేందుకు ప్రత్యేక గదిలో టీవీని కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థుల హాజరును సైతం బయోమెట్రిక్ విధానంలో నమోదు చేస్తు న్నారు. పాఠశాలలో పర్యావరణం కూడా చాలా ఆహ్లాదంగా ఉందని, సమయం చిక్కినపుడు చదువుకోవడానికి కూడా వీలుగా ఉందని పదో తరగతి చదువుతున్న వి.రాణి పేర్కొంది. అయిదేళ్ల నుంచి ఈ పాఠశాల బోర్డు పరీక్షలలో వంద శాతం ఫలితా లను సాధిస్తుండటంతో నగర కార్పొరేషన్ అధికారులు మరిన్ని సదుపాయాల ఏర్పాటు కోసం రూ. అయిదు లక్షలు మంజూరు చేశారు. మొక్కలు నాటడంపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. తమ పాఠశాలలో చదివిన వారిలో అనేక మంది అధ్యాపకులు, పోలీసు శాఖ, క్రీడా రంగం, సినీ రంగంలో కూడా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## సమకవి సమయం

### 'సంస్కరించుకుందాం'

అంకితభావం... త్యాగనిరతి... సేవా ధృక్పథం లాంటి
ఆదర్శభావ లక్షణాల ఆనవాళ్లు అంతరించి పోతుంటే...
అవినీతి... ఉన్మాదం... ఉగ్రవాదపు పోకడల
ఊడలు పాకుతూ... ఉసురులు పోసుకుని... ఊపిరిలు హరిస్తుంటే...
విజ్ఞత... విలువలు... విధేయతలను జనం విస్మరిస్తుంటే...
మానవీయ సంబంధాలు మరుగున పడిపోతుంటే...
మమతానురాగాలు మసకబారి పోతుంటే...
ఘన సంస్కృతిని నేడు గెద్దల పాలు చేస్తుంటే...
ప్రగతీ ఉంది... దిగజారుడుతనం పెరిగింది
ఉపేక్షిస్తే... మన ఔనత్యాన్ని కోల్పోతాం
జాగృతమై మనం... సంస్కరించే దిశగా సాగుదాం...

...రచయిత
కె.వి.ఎస్. నరసింహం

# పంచాంగం

మాసం : ఆషాడం; తిథి: శు. చతుర్ధశి పూర్తి
జ్యేష్ఠ ఉ. 11-37 వర్జ్యం లేదు

**శుక్రవారం**
**07-07-2017**

**మేషం** :స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. బేకరి, పండ్ల, స్వీట్ వ్యాపారాలు జోరుగా సాగుతాయి. గృహోపకరణాలు, వాహనం అమర్చుకుంటారు.గతంలో పోల్చుకుంటే ప్రస్తుత ఆర్థికస్థితి కొంత మెరుగనిపిస్తుంది. వైద్య రంగాల వారికి గుర్తింపు, కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ఆడిట్, అకౌంట్స్ రంగాల వారికి పని ఒత్తిడి, చికాకులు తప్పవు.

**వృషభం** : ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. చీటికి, మాటికి ఎదుటివారిపై అసహనం ప్రదర్శిస్తారు. హోటల్, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఒక వేడుకను ఘనంగా నిర్వహించటానికి యత్నాలు మొదలెడతారు. కొంత మంది మీ పలుకుబడి ద్వారా లబ్ధి పొందుతారు.

**మిథునం** : ఓర్పు, నేర్పుతో అనుకున్నది సాధిస్తారు. నూతన ప్రదేశాలు సందర్శనలు అనుకూలిస్తాయి. వృత్తుల వారు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం మంచిది. కోర్టు వ్యవహారాలు, భూ వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. ఉద్యోగస్తులకు రావలసిన క్లయింలు, అలవెన్సులు ఆలస్యంగా అందుతాయి.

**కర్కాటకం:** బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఏ విషయంలోను ఒంటెద్దు పోగడ మంచిది కాదు. మీ శ్రీమతి మొండివైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం.

**సింహం:** స్త్రీలకు అలంకారాలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. సంఘంలో మీ కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. దీర్ఘకాలిక సమస్యల శాశ్వత పరిష్కారానికి బాగా శ్రమిస్తారు. అకాల భోజనం, శారీరక శ్రమ వంటి ఇబ్బందులెదుర్కొంటారు. ఇసుక, క్వారీ కాంట్రాక్టర్లకు ప్రభుత్వాధికారుల నుంచి వేధింపుల తప్పవు.

**కన్య:** రాజకీయ నాయకులు సభ, సమావేశాల్లో పాల్గొంటారు. మనోధైర్యంతో యత్నాలు సాగించాల్సి ఉంటుంది. ఏజెంట్లు, బ్రోకర్లు, వృత్తుల వారికి సదవకాశాలు లభిస్తాయి. బంధుమిత్రుల నుంచి ఒత్తిడి, మొహమ్మాటాలు ఎదుర్కొంటారు. ప్రముఖ ఆలయాల్లో దైవదర్శనాలు అతికష్టం మీద అనుకూలిస్తాయి.

**తుల:** ఒక స్థిరాస్తి విక్రయించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. ధనవ్యయం అధికంగా ఉంటుంది. మార్కెట్ రంగాల వారు టార్కెట్లను సునాయాసంగా పూర్తి చేస్తారు. క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. మీ భావాలు, ఆలోచనలకు మంచి స్ఫూర్తి లభిస్తుంది. కోర్టు వ్యవహారాలలో ప్లీడర్లకు చికాకులు అధికమవుతాయి.

**వృశ్చికం:** ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఒత్తిడి అధికం. ఆర్థిక లావాదేవీలు, కుటుంబ విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. ప్రింటింగ్ రంగాల వారికి మందకొడిగా ఉంటుంది. మీ జీవిత భాగస్వామి సలహా మీకెంతగానో నచ్చుతుంది. పత్రిక, వార్తా సంస్థలలోని వారి ఏమరుపాటుతనం వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు.

**ధనుస్సు:** ఎంత శ్రమించినా ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటుంది. స్త్రీలకు షాపింగ్‌లోను, పనివారల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. నిరుద్యోగులు వచ్చిన తాత్కాలిక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం శ్రేయస్కరం. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలుదార్లను ఆకట్టుకుంటారు.

**మకరం:** ఆడిట్, అకౌంట్స్ రంగాల వారికి పని ఒత్తిడి, చికాకులు తప్పవు. బంధువులతో చిన్న చిన్న కలహాలు జరిగే ఆస్కారం ఉంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. ప్రముఖుల పరిచయాలు, పాత మిత్రుల కలయిక మీ ఉన్నతికి దోహదపడతాయి. ఆదాయానికి సరిపడని ఖర్చు కానవస్తుంది.

**కుంభం:** దూర ప్రయాణాలలో వస్తువుల పట్ల మెళుకువ అవసరం. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఇంజనీరింగ్, మెడికల్, కంప్యూటర్, శాస్త్ర రంగాల వారికి పురోభివృద్ధి. ముఖ్యమైన పర్యటనలలో అవాంతారాలు ఎదురైనా జయం పొందుతారు. సమయాన్ని వృధా చేసే కొలది నష్టాలను ఎదుర్కొంటారు.

**మీనం:** వ్యాపారాల్లో నష్టాలు, ఆటంకాలు క్రమేణా అధికమిస్తారు. స్త్రీలపై సన్నిహితులు, చుట్టుపక్కల వారి ప్రభావం అధికంగా ఉంటుంది. వాహనం నిదానంగా నడపటం క్షేమదాయకం. నూనె, ఎండుమిర్చి, పసుపు, ధనియాలు, బెల్లం, శనగలు వ్యాపారస్తులకు స్టాకిస్టులకు అనకూలమైన కాలం. ఉపాధ్యాయులకు అనుకూలం.

# సన్మార్గమే నిర్దేశం కావాలి



**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపించువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుం టాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్టంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. త్రేతాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియజేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథాలుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయనవాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వికేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. బీదరికం అనేది జీవిత సామర్థ్యం నిరూపించుకోవడానికి అందిన వరంగా భావించాలి. అందుకు తగ్గట్టుగా ధర్మబద్ధమైన మార్గాన్ని నిర్దేశించుకోవాలి. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం.

వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యులను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు, ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.

## సంకీర్తన



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# హంద్రీ- నీవా పనుల్లో వేగం పెంచండి

## - పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న



చిత్తూరు : జిల్లాలో హంద్రీ-నీవా సుజల ప్రవంతి పనులను వేగవంతం చేయాలని పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న ఆదేశించారు. పాలనాధికారి క్యాంపు కార్యాలయంలో హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 15 నాటికి సుజల ప్రవంతి, సెప్టెంబరు 20కల్లా కుప్పం బ్రాంచి కాలువ పనులను పూర్తి చేయాలంటూ దిశానిర్దేశం చేశారు. జిల్లాను కరవు రహితం మార్చేందుకు హెచ్ఎన్ఎస్ఎస్‌పై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. పనులు సకాలంలో పూర్తి చేసేందుకు నిర్ణీత గడువు విధించినట్లు తెలిపారు. నిర్మాణ పనుల్లో సమస్యలు, అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యలు, భూసేకరణలో తలెత్తుతున్న ఇబ్బందులు, పరిపాలనా పరమైన ఆటంకాలు తదితర అంశాలపై జేసీ పీఎన్ గిరీష, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ మురళీనాథరెడ్డి, ఈఈలతో చర్చించారు. హెచ్ఎన్ఎస్ఎస్ నిర్మాణానికి సుమారు రూ.2 వేల కోట్లు వ్యయం చేసి 95 శాతం పనులు చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసేలా గుత్తేదారులపై ఒత్తిడి తేవాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యతపై రాజీ పడొద్దని, ఏదైనా తేడాలొస్తే గుత్తేదారులతో పాటు అధికారులపైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. పెద్దమండ్యం వద్ద టర్నెల్ బదులుగా రూ.293 కోట్లతో లిఫ్టు ఇరిగేషన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ఇటీవల మంత్రివర్గం ప్రతిపాదనలను ఆమోదించిందని, పనులు మొదలుపెట్టి త్వరితగతిన పూర్తిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్యాకేజీలవారీగా పనులు ఎప్పట్లోపు పూర్తి చేయాలో గుత్తేదారులకు వివరంగా చెప్పి పనులు సకాలంలో జరిగేలా చూడాలన్నారు. పుంగనూరు బ్రాంచి కాలువ పనులపై సమీక్షించారు. ఈఈలు రామిరెడ్డి, సుధాకరరావు, గుత్తేదారులు పాల్గొన్నారు.

# సాంకేతికతతో నేరాల అదుపు

## - జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు



చిత్తూరు : పోలీసు శాఖలో సాంకేతికతతో ముందుకెళ్తూ.. నేరాల శాతం తగ్గించాలని జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు పేర్కొన్నారు. జిల్లా పోలీసు శిక్షణ కేంద్రాన్ని సందర్శించి, పోలీసు అధికారులతో మాట్లాడారు. నేరాల శాతాన్ని తగ్గించడానికి ప్రతిఒక్కరూ తమవంతు కృషి చేయాలని ఆదేశించారు. అధికారుల నుంచి సిబ్బంది వరకు వారి స్థాయిలో కేసు దర్యాప్తు చేపట్టి, నేరాలు ఛేదించాలని సూచించారు. ముఖ్యంగా లాకూడ్ హౌసస్-మానిటరింగ్(ఎల్‌హెచ్ఎంఎస్) యాప్‌పై ప్రజల్లో అవగాహన తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ యాప్ సాయంతో ఇంటి దొంగతనాలను తగ్గించడమే కాకుండా.. దొంగల ఆట కట్టించవచ్చని తెలిపారు. పోలీసుస్టేషన్లకు వచ్చే ప్రతి కేసును నమోదు చేస్తూ.. బాధితులకు రసీదులను ఇవ్వాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతిఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. రోడ్డు ప్రమాదాలు జరిగినా... మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. సీపీవోల సేవలను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు. ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకోవడంలో సత్ఫలితాలు సాధించామని, ఇసుక అక్రమ రవాణా నిరోధంలోనూ ఆశించిన ఫలితాలు రాబట్టాలని కోరారు. జిల్లాలోని పోలీసు అధికారులందరూ ఆపరేషన్-మూస్కాన్ చేపడుతూ.. బాలకార్మికులకు విముక్తి కల్పించాలన్నారు. పోలీసు అధికారులు తమ పరిధిలోని పాఠశాలలైనా, వసతి గృహాలనైనా దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పోలీసు శాఖలో మొబైల్ కామెండ్ కంట్రోల్, బ్లూకోల్ట్, పోలీసు పెట్రోలింగ్, ఇతర సాంకేతికతతో నేరాలు అదుపు చేయడానికి ప్రయత్నించాలని తెలిపారు. ప్రస్తుతం పోలీసు శిక్షణ కేంద్రంలో మహిళా పోలీసు సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నామని, ఈ మేరకు మౌలిక వసతులు కల్పించనున్నట్లు వెల్లడించారు. తదుపరి ఆయన పోలీసు శాఖకు నూతనంగా వచ్చిన పాల్‌కాన్ వాహనం, శిక్షణ కేంద్రం, కామెండ్ కంట్రోల్‌ను పరిశీలించారు. ఏఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు హాజరయ్యారు.

# సమష్టిగా పథకాల అమలు

## జడ్పీ ఛైర్‌పర్సన్ జానీమూన్

గుంటూరు : ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు సమష్టిగా పనిచేసి ప్రభుత్వ అభివృద్ధి పథకాలను అమలు చేయాలని జిల్లాపరిషత్తు ఛైర్‌పర్సన్ షేక్ జానీమూన్ తెలిపారు. జడ్పీ పాలకవర్గం మూడేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏపీ పంచాయతీరాజ్ మంత్రాంగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జడ్పీ సమావేశ మందిరంలో అభినందన సభ సీఈవో వెంకటసుబ్బయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జానీమూన్ మాట్లాడుతూ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఉద్యోగుల సహకారంతోనే తమ పాలకవర్గం రూ.కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేశామన్నారు. రానున్న రెండేళ్లలోనూ జిల్లాలో చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తి చేసేలా ఉద్యోగులు కృషి చేయాలని పేర్కొన్నారు. జానీమూన్ చేత కేక్ కోయించారు. ఆమెను సీఈవో వెంకటసుబ్బయ్య, ఉద్యోగ సంఘాల నాయకులు పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఉదయం జడ్పీ సమావేశ మందిరంలో శంకర కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉద్యోగులకు ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించారు. శంకర కంటి ఆస్పత్రి సేవలను జానీమూన్ ప్రశంసించారు. సమావేశంలో ఏపీ పంచాయతీరాజ్ మంత్రాంగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శి మోహనరావు, జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్, జడ్పీ యూనిట్ అధ్యక్షుడు కిశోర్‌కుమార్, కార్యదర్శి మల్లేశ్వరరావు, కోశాధికారి విజయకుమార్, నాయకులు శామ్యూల్‌పాల్, రమేశ్, ఉమాదేవి, ఉషాదేవి, జడ్పీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# నాణ్యమైన సరకులు అందించండి

## జేసీ మల్లికార్జున

రంపచోడవరం : రేషన్ కార్డుదారులకు, మధ్యాహ్న భోజన పథకానికి నాణ్యమైన నిత్యవసర సరకులు సరఫరా చేయాలని అధికారులను సంయుక్త కలెక్టర్ మల్లికార్జున ఆదేశించారు. జీసీసీ ఆధ్వర్యంలో నిత్యవసర సరకులు ఉంచే గోదాములు, పౌరసరఫరాల గిడ్డంగులను, సూపర్ బజార్‌ను ఆయన పరిశీలించారు. గోదాముల్లో నిల్వ ఉంచిన నిత్యవస వస్తువుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరకుల నాణ్యతకు సంబంధించి నిత్యం తనిఖీలు నిర్వహించాలని తహసీల్దార్ రామోజిని ఆదేశించారు. స్థానిక డీఆర్ డిపోను సందర్శించి రేషన్‌కార్డులపై పొందుతున్న నిత్యవసర సరకులు ఎలా ఉంటున్నాయని లబ్ధిదారులను అడిగితెలుసుకున్నారు. అనంతరం జీసీసీ గోదాంలను సందర్శించి దస్త్రాలను తనిఖీ చేశారు. అనంతరం స్థానిక సూపర్ బజార్‌ను సందర్శించి విక్రయిస్తున్న సరకులను పరిశీలించారు. కార్యక్రమంలో జీసీసీ డీఎం జోగేశ్వరరావు, మేనేజర్ రాజు, ఎంఎస్‌వో దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 700 మెట్రిక్ టన్నుల పట్టుగూళ్లు ఉత్పత్తి లక్ష్యం

గొల్లప్రోలు : ప్రస్తుత సంవత్సరంలో జిల్లాలో 700 మెట్రిక్ టన్నుల పట్టుగూళ్లు ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు జిల్లా పట్టుపరిశ్రమశాఖ డిప్యూటీ డైరెక్టర్ రామరాజు తెలిపారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని పట్టుపరిశ్రమ కేంద్రంలో సిబ్బందితో సమీక్షించారు. అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఇంతవరకూ 163 మెట్రిక్ టన్నుల పట్టుగూళ్లను ఉత్పత్తిచేసినట్లు చెప్పారు. చేబ్రోలులో 225 టన్నులు పట్టుగూళ్లు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. జిల్లాలో 325 ఎకరాల్లో కొత్తగా మల్బరీ తోటల సాగు చేపట్టాలని లక్ష్యంకాగా ఇప్పటికే 140 ఎకరాల్లో మల్బరీసాగు చేపట్టామన్నారు. పట్టుపురుగులు పెంచే షెడ్లలో ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించేందుకు 100 షెడ్లకు టర్బైన్ ఫంకాలను రైతులకు రాయితీపై అందిస్తామన్నారు. పట్టు పరిశ్రమ శాఖకు ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేసి షెడ్లు నిర్మాణం, మల్బరీ తోటలు పెంపకానికి రాయితీలను అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖ అధికారులు సత్యనారాయణ, కోనేటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవిద్యానికేతన్‌లో అంతర్జాతీయ సదస్సు



శ్రీవిద్యానికేతన్ : భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని శాస్త్రసాంకేతిక విభాగం ఆర్థిక ప్రోత్సాహంతో శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థలోని దాసరి ఆడిటోరియంలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ కాగ్నిటివ్ సైన్స్, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్సీ-2017 సదస్సును ప్రారంభించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య డాక్టర్ మోడిమా, నాన్యాంగ్ సాంకేతిక విశ్వవిద్యాలయం(సింగపూర్) విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ కృతిమ మేధస్సు, జ్ఞానశాస్త్ర రంగాల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. పరిశోధనలో కృతిమ మేధస్సుకు సముచిత స్థానం ఉందన్నారు. భవిష్యత్తులో మానవ దైనందిన జీవితంలో కృతిమ మేధస్సు ఒక భాగం కానుందని వివరించారు. ఈ సదస్సు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య డాక్టర్ ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సదస్సులను అధ్యాపకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కృతిమ మేధస్సుకు సంబంధించి 40 సాంకేతిక పత్ర సమర్పణలు ప్రదర్శించారు. సదస్సుకు తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల్లోని ఇంజినీరింగ్ కళాశాలల నుంచి 250 మంది అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ డీవీఎస్ భగవానులు, ప్రిన్సిపల్ డాక్టర్ పీసీ కృష్ణమాచారి పాల్గొన్నారు. విద్యా ల అధినేత డాక్టర్ మంచు మోహన్‌బాబు, సీఈవో మంచు విష్ణు, ప్రత్యేక అధికారి ఆచార్య టి.గోపాలరావు కంప్యూటర్‌సైన్స్, సిస్టమ్ ఇంజినీరింగ్ విభాగ అధ్యాపక, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# మద్యం దుకాణం వద్దంటూ మహిళల ఆందోళన

కాకాని : కాకాని గ్రామానికి వెళ్లే రహదారి వెంట ఏర్పాటు చేస్తున్న మద్యం షాపును నిలిపివేయాలని కోరుతూ మహిళలు రోడ్డెక్కారు. గ్రామ సమీపంలోని కర్నూలు-గుంటూరు రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. జాతీయ, రాష్ట్రీయ రహదారుల వెంట మద్యం షాపులు ఉండకూడదన్న నిబంధన అమల్లోకి రావటంతో పెట్లూరివారిపాలెం సమీపంలో ఉన్న వైన్స్‌ను కాకానికి వెళ్లే రోడ్డు వెంట ఏర్పాటు చేసేందుకు గదులు నిర్మిస్తున్నారు. దీనివల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయని మహిళలు ఆందోళనకు దిగారు. వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. గ్రామానికి అసలే బస్సు సౌకర్యం లేదు. కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లే ఆడపిల్లలు, పనుల నిమిత్తం పట్టణాలకు, ఇతర గ్రామాలకు వెళ్లిన మహిళలు ఐరికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న రోడ్డు వద్ద దిగి అక్కడ నుంచి నడిచి గ్రామానికి చేరుకుంటుంటారు. రోడ్డు వెంట మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే మహిళలకు భద్రత లేకుండా పోతుందన్నారు. విషయం తెలుసుకున్న గ్రామీణ పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి ఆందోళనను విరమింపజేశారు. ఎస్సై బ్రహ్మం మహిళలు చెప్పిన విషయాలను ఫోన్ ద్వారా ఎక్సైజ్ సీఐ దృష్టికి తీసుకెళ్లారు. మహిళలతో ఆయన మాట్లాడారు. అక్కడ ఏర్పాటు చేస్తున్న వైన్స్‌కు ఎలాంటి అనుమతి ఇవ్వలేదని చెప్పారు. గ్రామానికి వెళ్లి అందరితో మాట్లాడే నిర్ణయం తీసుకుంటామని వివరించారు. ఆ సమయంలో గ్రామస్థులు వారికున్న అభ్యంతరాలపై వినతి పత్రం అందజేస్తే పరిశీలిస్తామన్నారు. మాకు అనుమతి వచ్చింది. మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని మద్యం దుకాణం ఏర్పాటు చేస్తున్న వారు తమను బెదిరించారని మహిళలు పోలీసుల దృష్టికి తీసుకొచ్చారు. రాస్తారోకోతో వాహనాలు నిలిచిపోయాయి.

# మినీ యూనివర్సిటీగా ఆక్కు కాకినాడ పీజీ క్యాంపస్

## ఉపకులపతి ముత్యాలునాయుడు

తిమ్మాపురం : ఇటీవల ఆంధ్ర యూనివర్సిటీ నుంచి ఆదికవి నన్నయ యూనివర్సిటీలో విలీనమైన కాకినాడ ఎంఎస్ఎన్ పీజీ క్యాంపస్‌లో కొత్త కోర్సులు ప్రవేశపెట్టి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి మినీ యూనివర్సిటీగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు తెలిపారు. కాకినాడ గ్రామీణం తిమ్మాపురం పరిధిలోని ఆక్కు పీజీ క్యాంపస్‌ను ఆయన మొదటిసారి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రత్యేకాధికారి డాక్టర్ టి.అశోక్ అధ్యక్షత వహించారు. దీనికి వీసీ ముత్యాలునాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పీజీ సెంటర్‌కు స్థలాన్ని అందచేసిన మల్లాడి సత్యలింగనాయకర్ ఛారిటీస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 50 ఎకరాల సువిశాల స్థలంలో 10 ఎకరాల్లో ఇంజినీరింగ్ కళాశాల (ఆటోమోబైల్ ఇంజనీరింగ్, మల్టీమీడియా యానిమేషన్‌లో సర్టిఫికెట్ కోర్సు), 5 ఎకరాల్లో ఆర్ట్స్, కామర్స్ కళాశాల, 5 ఎకరాల్లో ఔషధ మొక్కల పెంపకం, 10 ఎకరాల్లో స్టేడియం, 7 ఎకరాల్లో క్రికెట్ మైదానం, 8 ఎకరాల్లో వ్యాయామ పీజీ కోర్సును ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుమారు 5 ఎకరాల్లో కాకినాడ హోప్ ఆసుపత్రి సహకారంతో ఎంబీఏ హెల్త్‌కేర్, హాస్పటల్ మేనేజ్‌మెంట్ కోర్సు, ఆక్కు దూరవిద్య కళాశాల, యూజీసీ అకడమిక్ స్టాఫ్ కళాశాల, బయోడైవర్సిటీ పార్కును ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఎంబీఏకు ఫ్యాకల్టీని ఏర్పాటు చేయాలని, లైబ్రరీలో విద్యార్థులకు అవసరమైన మరిన్ని పుస్తకాలు ఏర్పాటు చేయాలని విద్యార్థులు వీసీని కోరారు. మల్లాడి సత్యలింగనాయకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఆక్కు ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఎస్.రమేష్, పాలకవర్గ సభ్యులు ప్రొఫెసర్ టేకి, డాక్టర్ మట్టా రెడ్డి, వై.శ్రీనివాస్, వేంకటేశ్వరరావు, ఇంజినీర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉభయగోదావరి జిల్లాల్లోనే మొట్టమొదటి సారిగా ఆక్కు రాజమహేంద్రరం, కాకినాడ, తాడేపల్లిగూడెం పీజీ క్యాంపస్‌లలో ఎంపీఈడీ (మాస్టర్ ఫిజికల్ ఎడ్యుకేషన్) కోర్సును ప్రారంభిస్తున్నామని, ఈ కోర్సును కాకినాడలో ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప ప్రారంభిస్తారని వీసీ ముత్యాలునాయుడు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ తోట నరసింహం, ఎమ్మెల్యేలు పిల్లి అనంతలక్ష్మి, వనమాడి వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొంటారన్నారు.

# గుంటూరు కీర్తి, ప్రతిష్ఠలను ఇనుమడింపజేయాలి

## - ఎంపీ రాయపాటి



గుంటూరు : కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో గుంటూరు కీర్తి, ప్రతిష్ఠలను మరింత ఇనుమడింపజేయాలని ఎంపీ రాయపాటి సాంబశివరావు పేర్కొన్నారు. దక్షిణాఫ్రికాలో సెప్టెంబర్ 10 నుంచి 17వ తేదీ వరకు జరుగనున్న అంతర్జాతీయ కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు బొల్లినేని చంద్రిక అండర్-84 కేటగిరిలో ఎంపికయ్యారు. పలువురు దాతల నుంచి సేకరించిన విరాళాలను కమ్మజన సేవా సమితి విద్యార్థినుల వసతి గృహంలో సమితి సభ్యులు ఎంపీ రాయపాటి సాంబశివరావు చేతుల మీదుగా క్రీడాకారిణికి అందజేశారు. ఈ సందర్భంగా రాయపాటి మాట్లాడుతూ విద్యార్థులు చంద్రికను ఆదర్శంగా తీసుకుని చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. అంతర్జాతీయ కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కూడా ప్రతిభ కనపరిచి గుంటూరు సత్తా చాటాలని పిలుపునిచ్చారు. తనవంతు సహాయంగా రూ.50 వేలు విరాళం అందజేస్తున్నానన్నారు. కమ్మజన సేవా సమతి కార్యదర్శి సామినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తున్న చంద్రికకు సమితి తరపున రూ.1,00,000లు ఆర్థిక సహాయం అందజేస్తున్నమని తెలిపారు. బృందావన్‌గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ పాలకవర్గంతో పాటు తదితర సంఘాలు రూ.52,000లు అందజేశాయన్నారు. బంగారు పతకంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఏపీ కమ్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్‌కృష్ణ చంద్ర మాట్లాడుతూ తమ మిత్రబృందం రూ.1,00,000లు, ఇతరులు రూ.62,000లు విరాళాలు అందజేశామని తెలిపారు. ఆమెకు మిగతా ఖర్చులు అందజేసేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చంద్రిక మాట్లాడుతూ ఈ పోటీల్లో పాల్గొనేందుకు రూ.4.50 లక్షలు ఖర్చు అవుతుందన్నారు.

తనకు ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన దాతలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షుడు కన్నెగంటి బుచ్చయ్య చౌదరి, కోశాధికారి వడ్లమూడి నాగేంద్రం, కార్యదర్శులు కావూరి రవిచంద్ర, రాయని వెంకటేశ్వర్లు, సభ్యులు రావిళ్ళ వెంకటేశ్వరరావు, మల్లెల హరీంద్రనాథ్‌చౌదరి, మర్రిపూడి సీతారామయ్య, గుంటుపల్లి కోటేశ్వరరావు, వడ్లమూడి శివరామకృష్ణయ్య, ముప్పాళ్ల సుబ్బారావు, మైనేని సీతారామయ్య, గుడిపూడి వెంకటరాయుడు, దేవాలయం పాలకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు చిట్టిపోతు మస్తానయ్య, గుమ్మడి రాధాకృష్ణమూర్తి, మద్దినేని సుధాకర్, ఆడిటర్ అప్పారావు, కమరుద్దీన్‌లు పాల్గొన్నారు.

# సకాలంలో పనులు పూర్తిచేయాలి: కలెక్టర్



జమ్మలమడుగు : అధికారులు సూచించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ బాబూరావునాయుడు పేర్కొన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయ సభాభవనంలో డివిజన్‌స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖలవారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, ఎస్సీ, ఎస్టీల ఫిర్యాదులతో పాటు సాధారణ ఫిర్యాదులపైన కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా వెబ్‌ల్యాండ్‌కు సంబంధించి ఎక్కువ కేసులు వస్తున్నాయని, వాటిని సత్వరం పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు, గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాలకు స్థలాలను కేటాయించి నివేదిక వెంటనే పంపాలన్నారు. జిల్లాలో లక్ష టన్నుల పశుగ్రాసం కొరత ఉందని, దీన్ని పెంచేందుకు మండలాల్లో భూమిని గుర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పశుగ్రాసం పెంచడానికి ఏడాదికి రూ.2 కోట్ల నిధులు విడుదల చేస్తోందన్నారు. జిల్లాలో పారదర్శక పాలన కోసం అధికారులు పనిచేయాలన్నారు. ఉద్యోగులు లంచం అడిగితే తనకు ఫోన్ చేయాలని, వెంటనే తాను చర్యలు తీసుకుంటాన్నారు. గండికోట భూనిర్వాసితులకు పరిహారం చేయవలసిన ఐదు గ్రామాల వారికి ఈనెల 15వ తేదీ లోపు పంపిణీ చేస్తామన్నారు. జనన ధ్రువీకరణ పత్రాలు జారీచేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ శ్వేత మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం అధికారులు జారీచేసిన ఆదాయధ్రువీకరణ పత్రం 4 సంవత్సరాల వరకు ఉపయోగపడుతుందన్నారు. తెలుపు రేషన్ కార్డుదారులకు ఆదాయపత్రం అవసరమం లేదన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక కలెక్టర్ నాగేశ్వరరావు, ఆర్డీవో వినాయకం, అధికారులు పాల్గొన్నారు.

# క్యాప్సికంతో విందు



బెల్ పెప్పర్స్ లేదా క్యాప్సికమ్స్...ఇవి మార్కెట్లలో ఆకుపచ్చ, పసుపు, ఎరుపు రంగుల్లో లభ్యమవుతాయి. వీటిలో మానవ శరీరానికి అవసరమయ్యే పోషకవిలువలు, విటమిన్లు ఎక్కువ మోతాదులో వుంటాయి. సాధారణంగా వచ్చే వ్యాధులనుండి కాపాడటంలో ఈ క్యాప్సికమ్ ప్రముఖపాత్రను పోషిస్తాయి. వీటిల్లో విటమిన్ సి, బి, ఇ, ఫోలిక్ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా లభిస్తాయి. ఈ పోషకాలు ఒక్కొక్కటి ఒక్కొక్క విధంగా పనిచేస్తూ.. శరీరానికి కావలసిన శక్తిని అందించడంతోపాటు వ్యాధులను నివారించడంలో సహాయపడుతాయి. ఒకవిధంగా చెప్పుకోవాలంటే.. క్యాప్సికమ్స్‌ను ఒక ఔషధగుణంగా పేర్కొనడంలో ఎటువంటి సందేహం లేదని శాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు. మరి.. వీటితో కలిగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం... శరీరంలోని అన వసరమైన క్యాలరీ లను తగ్గించేసి, శరీరబరువును అదుపులో వుంచుతుంది. అలాగే గుండె సంబంధింత వ్యాధులను కలిగించే మలినాలను, ఇతర కొవ్వు పదార్ధాలను కరిగించేస్తుంది. క్యాప్సికమ్‌లో వుండే విటమిన్-ఏ కళ్లను నిత్యం సంరక్షిస్తుంటుంది. అలాగే చర్మం ఎంతో తాజాగా వుంచి, మొటిమలను పూర్తిగా నిర్మూలించి, అందంగా కనిపించేలా చేస్తుంది. శరీరంలోని బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్ లో ఉంచుతుంది. క్యాప్సికమ్స్ లో క్యాలరీలు, ఫ్యాట్ కంటెంట్ తక్కువగా ఉండటం వల్ల బ్యాడ్ కొలెస్ట్రాల్‌ను పెంచకుండా చూసుకుంటుంది. క్యాప్సికమ్స్‌లో వుండే పోషకాలు జుట్టు ఉత్పత్తికి కావలసిన పోషకాలను అందిస్తాయి. అలాగే జుట్టు ఊడిపోవడం సమస్యను కూడా పూర్తిగా తగ్గిస్తుంది. జస్టేషనల్ సమస్యల (ఫ్లాటులెన్స్, స్టొమక్ అప్ సెట్)ను పూర్తిగా నివారించి.. జీర్ణక్రియను రెగ్యులేట్ చేస్తుంది. ఇంకా డయేరియా అబ్డామినల్ క్రాంప్ ను నివారిస్తుంది. స్టొమక్ అల్సర్ ను నివారిస్తుంది. క్యాప్సికమ్‌లో ఉండే కేయాన్ మూలకం పెయిన్ రిలీఫ్‌గా పనిచేస్తుంది. అలాగే ఆర్థరైటిస్, రుమటాయిడ్స్ ను నివారించడంలో సహాయపడుతుంది. ప్రస్తుతం దీంతో తయారుచేసే ఆయిట్‌మెంట్‌ను పెయిన్ రిలీఫ్‌గా ఉపయోగిస్తున్నారు. క్యాప్సికం క్యాన్సర్ నివారణలో ఎంతో ఉపయోగపడుతుంది, దీనిలో ఉన్న కాంపౌండ్స్ మన రక్త కణాలతో కలిసి క్యాన్సర్ బారినుండి రక్షిస్తాయి.

# కడుపులో రాళ్లు పడితే..!

ఇటీవల కాలంలో కడుపులో రాళ్లు పడటం అన్నది కామన్‌గా మారింది. ఈ మధ్య చిన్న పిల్లల్లో కూడా ఈ సమస్యను గుర్తించటం జరుగుతోంది. తీవ్రమ్కైన కడుపు నొప్పితో బాధ పడుతున్న వారిలో ఈ సమస్య కనిపిస్తోంది. జీర? వ్యవస్థలోని పిత్తాశయం (గాల్ బ్లాడర్), క్లోమం ( పాన్ క్రియాజ్) వంటి భాగాల్లో ఈ రాళ్లు ఏర్పడుతుంటాయి. ఈ రాళ్లతో వచ్చిన అనర్థాలు అన్నీ ఇన్నీ కావు. ఈ రాళ్లను బట్టి చికిత్స ఆధారపడి ఉంటుంది. రాళ్లను తొలగించటం అన్నది అంతిమ పరిష్కారం అని గుర్తుంచుకోవాలి.

పైత్యరసంలోని కొలిసిస్టిన్ ఎక్కువగా ఏర్పడి నప్పుడు ఇబ్బంది ఏర్పడుతుం ది. దీంతో పాటు పిత్తాశయంలో వాపు ఏర్పడే అవకాశం ఉంటుం ది. దీన్ని కొలిసిస్టిటిస్ అని వ్యవహరిస్తారు. నొప్పి తీవ్రత ద్వారా దీన్ని గుర్తించవచ్చు. కుడి వ్కెపు పై భాగంలో ఇది మొదలవుతుంది. తర్వాత కుడిపైపు స్కాపులా ఎముక ఉండే చోటికి వ్యాపించవచు. చాలాసార్లు వేపుళ్లు, నూనె దినుసులు, జంక్ ఫుడ్ తిన్న తర్వాత తలెత్తుతుంటుంది. కొద్ది పా టి జ్వరం, డయేరియా, వాంతులు, నాసియా వంటి లక్షణాల్ని కూడా గమనించవచ్చు. కొన్ని సార్లు పిత్తాశయం గోడల్లో వాపు గమనించవ చ్చు. తీవ్రమ్కైన కేసుల్లో నెక్రోసిస్, గోడల్లో ధ్వంసం జరగటాన్ని చూడవచ్చు. గోడలు వాపు ఏర్పడిన పరిస్థితిని సాధారణ కొలిసిస్టిటిస్‌గా వ్యవహరిస్తారు. తర్వాత కాలంలో పిత్తాశయం లో కదలికలు బాగా మందగిస్తాయి. వ్యాధి ముదిరిన దశను తీవ్రతర కొలిసిస్టిటిస్‌గా చెబుతారు.

ఇక క్లోమం విషయానికి వస్తే .. క్లోమంలో స్రవించే ఎంజ్కెమ్‌లు పేగుల్లోకి వచ్చి అక్కడ ఆహారాన్ని జీర?ం చేయాల్సి ఉంటుంది. కొన్ని సార్లు ఈ ఎంజ్కెమ్‌లు క్లోమంలోనే ఉండి పోయి అక్కడ పనిచేయటం మొదలు పెడతాయి. ముఖ్యంగా ట్రిప్సిన్ ఇటువంటి పనులకు పాల్పడుతుంది. దీంతో క్లోమం లోపలి గోడలు పాడ్కె పోతాయి. క్రమంగా మొత్తం క్లోమం దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుంది. దీన్నే పాన్‌క్రియాటిస్‌గా వ్యవహరిస్తారు.

ఇక, రాళ్ల సమస్య పెద్దదిగా అయినప్పుడు ఇతర జీర? భాగాలకు ఇబ్బది తలెత్తవచ్చు. కొన్ని సార్లు క్లోమంలో కాల్సియం డిపాజిట్లు ఎక్కువగా పేరుకొని పోతే రాళ్లుగా మారతాయి. ఇవి జీర? రసాల్ని అంటే ఎంజ్కెమ్‌ల స్రావాన్ని అడ్డుకొనుట ద్వారా సమస్యల్ని తెచ్చి పెడతాయి. తీవ్రమ్కైన నొప్పితో పేషంట్లు బాధ పడతారు.




# ఉల్లాసంతో వృద్ధాప్యం దూరం

**నేటి బాలలే రేపటి పౌరులు. అలాగే నేటి పౌరులే రేపటి పెద్దలు, వ ృద్ధులు! మనం విస్మరించటానికి వీల్లేని జీవన సత్యం ఇది. వయసును ఆపలేంగానీ వయసుతో పాటు మొదలయ్యే రకరకాల వ్యాధుల నుంచి.. ఆ బాధల నుంచి తప్పించుకోవటం మాత్రం చాలా వరకూ మన చేతులో ఉన్న వ్యవహారమే. చాలామంది ముసలితనంలో జబ్బులు సహజమని నమ్ముతుంటారుగానీ నిజానికి యుక్తవయసు నుంచే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటూ.**



ఆరోగ్యకరమ్కైన జీవన విధానాన్ని అలవరచుకుంటే మలివయసు కూడా చక్కటి ఆరోగ్యంతో ఎంతో ఆహ్లాదంగా, హాయిగా గడచిపోతుంది. అందుకే యుక్తవయసులో చక్కటి జీవన సరళిని అలవరచుకోవటమంటే ఒక రకంగా మలివయసుకు మనం చేసే 'జీవిత బీమా' అది. అలాగే మలివయసుకు వచ్చేసరికి చాలామంది 'ఈ వయసులో వ్యాధులు సహజమే' అనుకుంటారు గానీ అది సరికాదు. నేడు మనకు అందుబాటులో ఉన్న వెద్య పరిజ్ఞానం, సదుపాయాలతో ఏ వయసులోనెనా వ్యాధులతో ఇక్కట్లు పడాల్సిన అవసరం లేదు. దీనికి కావాల్సిందల్లా.. కాస్త ముందుగా మేల్కొనటం. అందుకే మలివయసులో తరచుగా పలకరించే సమస్యలేమిటో, వీటికి నేటి వెద్యరంగం అందించే వివరాలేమిటో క్లుప్తంగా చూద్దాం.

**మోకాళ్ల నొప్పులు:** ఒక వయసుకు వచ్చే సరికి ఎంతోమందికి జీవితంలో నరకం చూపిస్తున్న పెద్ద సమస్య మోకాళ్ల నొప్పులు. దీనికి ప్రధానంగా మోకాలిలోని కీలు,ఎముకలు, వాటి మధ్య కదలికలు మ ృదువుగా ఉండేలా చూస్తుండే సున్నితమ్కైన మ ృదులాస్థి పొరలు అరిగిపోవటం ముఖ్యకారణం. 55-60 ఏళ్ల వయసు తర్వాత దాదాపుగా సగానికి సగం మంది ఎదుర్కొంటున్న అతి ముఖ్యమ్కైన సమస్య ఇది. తీవ్రమ్కైన మోకాళ్ల నొప్పి వల్ల నడక నరకంగా తయార్కె కదల్లేకపోతుంటారు. దీనివల్ల శారీరక శ్రమ తగ్గి మరింత బరువు పెరగుతారు. బరువు పెరిగినకొద్దీ మోకాళ్ల నొప్పులు మరింత సతాయిస్తాయి. ఇలా ఇదో విషవలయంగా తయారవుతుంది. అందుకని పెద్దవయసులో సాధ్యమ్కైనంత వరకూ బరువు పెరగకుండా చూసుకోవటం మంచిది.

అలాగే బరువు ఎక్కువగా ఉంటే తగ్గాలి. బరువు తగ్గితే మోకాళ్లు అరిగిపోయే ముప్పు కూడా తగ్గుతోందని 'ఫ్రేమింగ్‌హ్యామ్ ఆస్టియో ఆర్థ్రైటిస్' అధ్యయనంలో స్పష్టంగా గుర్తించారు. కొద్దిగా మోకాళ్ల నొప్పులున్నా కదలికలు మానెయ్యకూడదు, రోజువారీ ఓ మోస్తరు నడక, వ్యాయామాలు కొనసాగించాలి. ఇప్పుడు మోకాళ్ల నొప్పులకు మంచి చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయి. వెద్యులను సంప్రదిస్తే పరీక్షలు చేసి, సమస్య ఏ స్థాయిలో ఉంది, దీనికి ఏం చెయ్యొచ్చన్నది వివరిస్తారు. యుక్తవయసు నుంచీ చక్కటి వ్యాయామాలు చేస్తుండటం వల్ల చాలా వరకూ ఈ సమస్య దరిజేరకుండా చూసుకోవచ్చు. ఎప్పుడో వారాంతాల్లో ఒక్కసారిగా, విపరీతంగా వ్యాయామం చెయ్యటం కాకుండా.. రోజూ విడవకుండా, నిలకడగా నడక వంటి వ్యాయామాలు చెయ్యటం వల్ల మోకీలు చుట్టూ ఉండే కండరాలు బాగా బలపడతాయి. దానివల్ల భారం మొత్తం కీలే మొయ్యాల్సిన పరిస్థితి ఉండదు. ఫలితంగా కీలు అరుగుదలా తగ్గుతుంది. ఎక్కువగా గొంతికూర్చోకుండా ఉండటం, ఎత్తు మడమ చెప్పులు (హైహీల్స్) వాడకుండా ఉండటం కూడా మోకీళ్లకు మంచిది.

**ఎముకలు విరగటం:** యవ్వనంలో తెలియకుండా తిరిగేస్తాం కానీ ఒక వయసుకు వచ్చేసరికి ఎముక క్షీణత ఎక్కువగా ఉంటుంది. 45-50 ఏళ్లు దాటిన వారిలో ఎముకలు ఎండుపుల్లల్లా పెళుసుగా, బోలుగా తయారవ్వటమన్నది చాలా ఎక్కువ. ఈ ముప్పు స్త్రీలలో మరీ ఎక్కువ. దీనివల్ల చీటికీమాటికీ పడిపోవటం, ఏ చిన్న దెబ్బ తగిలినా ఎముకలు విరిగిపోవటం చాలా తరచుగా చూస్తుంటాం. పైగా ఒకసారి విరిగితే వీరిలో అంత త్వరగా అతకవు కూడా. దీంతో మొత్తానికి కదలికలు తగ్గిపోవటం, తన పని తాను చేసుకునే పరిస్థితి కూడా లేకపోవటం వంటి ఇబ్బందులు ఎదురవుతుంటాయి. ఎముక సాంద్రత తగ్గటం వల్ల వెన్నుపూసలు విరిగిపోవటం కూడా వీరిలో ఎక్కువే. అసలీ ఎముక బోలు సమస్య (ఆస్టియోపొరోసిస్) వ ృద్ధాప్యంలో చాలా సహజమని అంతా నమ్ముతుంటారుగానీ ఇది నిజం కాదు. ముందు నుంచీ కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే దీని బారిన పడాల్సిన అసరమే లేదు. పొగ తాగకుండా ఉండటం, క్యాల్షియం దండిగా ఉండే పదార్థాలు ఎక్కువగా తీసుకోవటంఅవసరం. మన జీవక్రియలకు తగినంత క్యాల్షియం అవసరం. మన ఆహారంలో క్యాల్షియం తగినంత లేకపోతే మన శరీరం దాన్ని ఎముకల నుంచి వెనక్కి తెచ్చుకుంటుంది. దీంతో ఎముకలు బలహీనపడతాయి. అలాగే కడుపులో బిడ్డ ఎదిగేటప్పుడు, బిడ్డకు పాలిచ్చేటప్పుడు స్త్రీ శరీరం నుంచి చాలా క్యాల్షియం బిడ్డకు వెళ్లిపోతుంది. దీంతో స్త్రీలు ఆస్టియోపొరోసిస్ బారినపడే అవకాశాలు చాలా ఎక్కువ. కాబట్టి క్యాల్షియం ఎక్కువగా ఉండే పాల పదార్థాలు, ఆకుకూరలు, సోయా, గోబీ, చేపల వంటివి తీసుకోవాలి. ఈ తీసుకున్న క్యాల్షియం ఎముకలకు పట్టేందుకు వ్యాయామం చెయ్యటం కూడా అవసరం. అలాగే కాస్త ఎండలో తిరిగితే విటమిన్-డి దక్కుతుంది, ఎముక బలానికి ఇదీ ముఖ్యమే. ఒక వయసు రాగానే అందరూ వెద్యులను సంప్రదించి ఎముక సాంద్రత పరీక్ష చేయించుకుని, ఆస్టియోపొరోసిస్ ఉంటే తగు జాగ్రత్తలు, చికిత్స తీసుకోవటం అవసరం. అలాగే బాత్రూముల్లో పడిపోకుండా నేల నునుపుగా జారిపోయేలా లేకుండా చూసుకోవటం, ఇంట్లో నడిచేటప్పుడు పరిస్థితిని బట్టి నాలుగుకోళ్ల కర్ర సాయం తీసుకోవటం, తల తిప్పు, తూలు రావటం వంటి లక్షణాలు కనబడుతుంటే తక్షణం వ్కెటద్యులకు చూపించుకుని, చికిత్స తీసుకోవటం కూడా చాలా అవసరం.

**జ్ఞాపకశక్తి లోపం:** వ ృద్ధాప్యంలో జ్ఞాపకశక్తి తగ్గేమాట కొంత వాస్తవమే అయినా ఇది అందరికీ రావాలనేం లేదు. ముఖ్యంగా తీవ్రమ్కైన ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు వంటి సమస్యల్లో కూడా ఇలాంటి లక్షణాలు కనబడే అవకాశం లేకపోలేదు. వ ృద్ధాప్యంలో కుంగుబాటు (డిప్రెషన్) చాలా ఎక్కువ కూడా. కాబట్టి ఇలాంటివేమ్కెనా ఉన్నాయేమో వ్కెద్యులకు చూపించుకోవచ్చు. ఎంత వయసు వచ్చినా శరీరాన్నీ, మెదడునూ చురుకుగా ఉంచుకోవటం అవసరం. నిత్యం వ్యాయామం చెయ్యటం ఎంత అవసరమో మెదడుకు పదును పెడుతుండటం కూడా అంతే అవసరం. ఇందుకోసం ఎప్పుడూ ఏదో ఒక కొత్త పని, కొత్త విద్య నేర్చుకోవటానికి ప్రయత్నించటం, కొత్త పుస్తకాలు చదవటం, చదరంగం-పదకేళి-చిన్నచిన్న లెక్కలు చెయ్యటం వంటి పనుల్లో తలమునకలు కావటం మంచిది. సాంత్వన, ఏకాగ్రత పెంచే యోగ వంటి వాటిని ఆశ్రయించొచ్చు. ముఖ్యంగా- అల్జీమర్స్ వంటి కొన్నికొన్ని తీవ్ర సమస్యల్లో కనబడే మొదటి లక్షణం కూడా మతిమరుపే కాబట్టి దీన్ని నిర్లక్ష్యం చెయ్యకూడదు. **మలబద్ధకం:** మలివయసు వారిని ప్రతి నిత్యం ఇబ్బందికి గురిచేసే ముఖ్యమ్కైన సమస్య మలబద్ధకం. తగినంత శారీరక శ్రమ లేకపోవటం, దానికి తోడు సరిగా నమల లేక పీచు పదార్థాలు-కూరగాయల వంటివి బాగా తగ్గించి, నమలాల్సిన అవసరం అంతగా లేని తేలిగ్గా తినటానికి వీలెన శుద్ధి చేసిన పదార్థాలనే ఎక్కువగా తీసుకోవటం వల్ల ఈ సమస్య మరింతగా ముదురుతుంది.

# శ్రీరంగం దేవాలయం.. ప్రపంచంలోనే అతిపెద్దది

శ్రీరంగం శ్రీమహావిష్ణువు దివ్యక్షేత్రాలలో మొదటిది మరియు ముఖ్యమైనది. విష్ణువు పాలసముద్రం నుండి ఇక్కడే ఉద్భవించినది. ప్రపంచములో అతిపెద్ద విష్ణు దేవాలయం కూడా ఇదే. భూలోక వైకుంఠం, ఆలయాల ద్వీపం, తిరువరంగన్ అనేవి శ్రీరంగం క్షేత్రానికి గల ఇతర పేర్లు. శ్రీరంగం ఆలయాన్ని ఇండియన్ వాటికన్ గా కూడా పిలుస్తారు. శ్రీరంగం ఆలయం, తిరుచిరాపల్లి లేదా ట్రిచి పట్టణానికి కేవలం 8 కిలోమీటర్ల దూరంలో కలదు. దేవాలయం కావేరి - కొల్లిదం (కావేరి నదికి ఉపనది) నదుల మధ్య కొలువై ఉన్నది. ఈ క్షేత్రం నిత్యం శ్రీరంగనాథుని నామస్మరణలతో మారుమ్రోగుతూ ఉంటుంది. విష్ణుభగవానిని 108 దివ్య క్షేత్రాలలో ఇదే మొదటిది మరియు స్వయంభూ క్షేత్రం కూడా. అరుణాచలేశ్వరుని ఆలయ మహత్యం ! శ్రీరంగం గురించి పురాణాల్లో ... రావణుడు తమ్ముడు విభీషణుడు, అన్న చేసే దురాగతాలు చూడలేక హితబోధనలు చేస్తాడు. నీవు చెప్తే నేను వినాలా !! అన్నట్లు రావణుడు ఆ మాటలను పెడచెవిన పెడితే, విభీషణుడు రాముడు వద్దకు వెళతాడు. రావణుడి వధ అనంతరం, విభీషణుడు భక్తికి మెచ్చిన రాముడు అతనికి రంగనాథుడి విగ్రహం కానుకగా ఇచ్చి, దానిని కింద పెట్టకూడదని ఉపదేశిస్తాడు. లంక కు వెళ్తున్న తరుణంలో విభీషణుడు ఆ విగ్రహాన్ని కింద పెట్టి విశ్రాంతి తీసుకుంటాడు. కాసేపయినాక తిరిగి లేచి ఆ విగ్రహాన్ని పైకి ఎత్తుతాడు ... కానీ ఆ విగ్రహం లేవదు. అప్పుడు ఆ ప్రాంతాన్ని పాలించే రాజు ధర్మచోళుడు అతనిని ఓదారుస్తాడు. అతని అనుమతితో ఆ విగ్రహం ఉన్న చోటే ఆలయాన్ని నిర్మిస్తాడు. విభీషణుడు కోరిక మేరకు స్వామివారు దక్షిణ దిక్కున తిరుగుతాడు (లంక దక్షిణ దిక్కున కలదు).





# చిత్రభాను

### జూ ఎన్టీఆర్ రాకుండా కుట్ర,

## అతడో జోకర్ ....



గత రెండు దఫాలుగా మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్(మా)లో జరుగుతున్న రాజకీయాలు సాధారణ ప్రేక్షకులను విస్మయానికి గురి చేస్తున్నాయి. అప్పట్లో రాజేంద్రప్రసాద్ ఎన్నిక సమయంలో జరిగిన రచ్చ ఇప్పటికీ ఇంకా ఎవరూ మరిచిపోలేదు. తర్వాత 'మా' అధ్యక్ష పీఠాన్ని నటుడు శివాజీ రాజా దక్కించుకున్నారు. మరో దఫా రాజేంద్రప్రసాద్ కొనసాగాల్సి ఉన్నా శివాజీ రాజా తెర వెనక రాజకీయాలు చేసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతో అలిగిన రాజేంద్రప్రసాద్.... 'మా'తో అంటీ ముట్టనట్లు ఉంటున్నారని టాక్. తాజాగా శివాజీ రాజా వ్యవహారం మరోసారి హాట్ టాపిక్ అయింది. 'శంకరాభరణం' సినిమాతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ నటి తులసి తాజాగా 'మా' అధ్యక్షుడు శివాజీరాజాపై తీవ్ర ఆరోపణలు చేశారు. అతణ్ని ఓ జోకర్‌గా అభివరి?ంచారు. తాను తలపెట్టిన శంకరాభరణం అవార్డుల కార్యక్రమానికి యంగ్ టైగర్ ఎన్టీయార్‌ను రాకుండా కుట్ర చేసింది శివాజీరాజా అని తులసి ఆరోపించారు. నటి తులసి 'శంకరాభరణం' పేరిట ప్రతీ ఏటా ఉత్తమ నటన కనబరిచిన వారికి అవార్డులు అందజేస్తున్న సంగతి తెలిసిందే.

## కృష్ణవంశీతో పనిచేస్తున్నా అంటే..



మెగా ఫ్యామిలీ హీరోగా ముద్ర పడిన సాయి ధరమ్ తేజ్ వరుస విజయాలతో దూసుకెళు తున్నాడు. నటనలో సొంత ఐడెంటిని క్రియేట్ చేసుకోవడానికి విభిన్నమైన పాత్రల్లో నటిస్తున్నారు. డ్యాన్సులు, ఫైట్లతో ఈ మెగా హీరో ఇరుగదీస్తున్నారు. ఆ క్రమంలో తేజ్‌కు వచ్చిన అవకాశమే నక్షత్రం. సినీ పరిశ్రమలోకి ప్రవేశించిన కొద్ది రోజులకే క ృష?వంశీ లాంటి క్రియేటివ్ డైరెక్టర్‌తో పనిచేసే అవకాశాన్ని దక్కించుకొన్నారు. కృష్ణవంశీ రూపొందిస్తున్న నక్షత్రం చిత్రానికి సంబంధించిన ఆడియో రిలీజ్ ఫంక్షన్ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిధరమ్ తేజ్, సందీప్ కిషన్, రెజీనా జంటగా సాయిధరమ్ తేజ్, ప్రగ్యా జైశ్వాల్, కృష్ణవంశీ, నిర్మాతలు ఎస్



వేణుగోపాల్, సజ్జు, కే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ధరమ్ తేజ్ మాట్లాడారు.గోవిందుడు అందరివాడేలే సినిమా షూటింగ్ సమయంలో రామ్‌చరణ్‌ను కలవడానికి వెళ్లాను. అప్పుడు కృష్ణవంశీతో జరిగిన మాటల సందర్భంగా 'ఎప్పుడైనా మీ సినిమాలో ఓ క్యారెక్టర్ ఉంటే చెప్పండి. చేస్తా' అని అన్నాను. నా మాటలను బాగా గుర్తుపెట్టుకొని 'నక్షత్రం'లో అలెగ్జాండర్ అనే మంచి క్యారెక్టర్ ఇచ్చారు. అలెగ్జాండర్ పాత్ర చాలా ఉద్వేగంతో కూడుకొన్నది. నటుడిగా నాకు బాగా పేరు తెచ్చే పాత్ర అవుతుంది అని సాయి పేర్కొన్నారు.నక్షత్రం చిత్రంలో నటించే అవకాశం వచ్చిన తర్వాత అలెగ్జాండర్ చిరంజీవి, పవన్ కల్యాణ్ మామయ్యాలను కలిశాను. కృష్ణవంశీ సినిమాలో ఓ క్యారెక్టర్ చేస్తున్నాను అని వారికి చెప్పాను. అందుకు వారు వెరీ గుడ్. ఆల్ ది బెస్ట్ అన్నారు. కృష్ణవంశీ దగ్గర పనిచేస్తే నువ్వెంతో నేర్చుకొంటావని చిరంజీవి మావయ్య చెప్పారు అని అన్నారు.నక్షత్రం సినిమా నాకు మంచి అనుభవాన్ని ఇచ్చింది. కెరీర్ ఆరంభంలోనే భావోద్వేగమైన పాత్ర చేసే అవకాశం రావడం నిజంగా అద ృష?ం. ప్రతి రోజూ ఈ సినిమా షూటింగ్ కాలేజి స్టూడెంట్‌లా వెళ్లాను. కృష్ణవంశీ దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నాను అని సాయి తెలిపారు.

## గుండె ఆ..గి పోతాందే





## ద్రౌపది పాత్రలో...?

క్రేజీ కథానాయికగా స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్న మలయాళీ సోయగం నయనతార. ప్రస్తుతం వరుస చిత్రాల్లో నటిస్తూ బిజీగా వున్న ఆమె త్వరలో ఓ మైథలాజికల్ చిత్రంలో నటించనుందని తెలిసింది. శ్రీరామరాజ్యంలో సీతగా, కాష్మోరా చిత్రంలో రత్నమహాదేవిగా తనదైన శైలిలో నటించి మెప్పించిన నయనతార త్వరలో ద్రౌపదిగా నటించనున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే...ఎం.టి. వాసుదేవన్ నాయర్ రాసిన రందమూళం నవల ఆధారంగా మహాభారతం నేపథ్యంలో మలయాళంలో ఓ సినిమా సెట్స్‌పైకి రానున్న విషయం తెలిసిందే. దాదాపు 1000 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందనున్న ఈ చిత్రంలో భీముడిగా మోహన్‌లాల్ నటించనున్నారు. కాగా ఇదే ఇతివ ృత్తంతో కన్నడంలోనూ ఓ భారీ చిత్రాన్ని తెరపైకి తీసుకురావాలని సన్నాహాలు చేస్తున్నారు. రవిచంద్రన్, దర్శన్, అంబరీష్ కీలక పాత్రల్లో నటించనున్న ఈ చిత్రానికి నాగన్న దర్శకత్వం వహించనున్నారని తెలిసింది. కాగా ఇందులో ద్రౌపది పాత్ర కోసం పేరున్న పలువురు క్రేజీ కథానాయికల్ని పరిశీలించిన చిత్ర బ ృందం ఆ పాత్రలో నయనతారను ఖరారు చేయాలనే ఆలోచనకు వచ్చినట్లు తెలిసింది. ఇటీవలే చిత్ర వర్గాలు ఆమెను సంప్రదించాయని, కన్నడంలో ఇప్పటి వరకు ఒకే ఒక్క చిత్రం(సూపర్)లో నటించిన నయనతార ఈ సినిమాలో నటించడానికి సుముఖంగా వుందని తెలిసింది. కన్నడ సినీ చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మితం కానున్న ఈ చిత్రానికి కురుక్షేత్ర అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ నెల 23న లాంఛనంగా ప్రారంభం కానుందని తెలిసింది.

## ప్రభాస్ ఫ్యాన్‌గా మారిన బాలీవుడ్ హీరో..



బాహుబలి సంచలన విజయం తర్వాత యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానుల జాబితా భారీగా పెరిగిపోతున్నది. అయితే ఈ జాబితాలో సినీ స్టార్లు కూడా ఉండటం విశేషం. ప్రస్తుతం ప్రభాస్‌కు బాలీవుడ్ స్టార్ ఫ్యాన్‌గా మారిపోయాడు. అతను ఎవరంటే కపూర్ ఖాందాన్ నుంచి వచ్చిన రణ్‌బీర్ కపూర్. విభిన్నమైన పాత్రలతో, వరుస విజయాలతో దూసుకెళ్తున్న రణ్‌బీర్ ప్రభాస్‌పై ప్రశంసల వర్షం కురిపించడం గమనార్హం. రణ్‌బీర్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ.. ప్రభాస్ అంటే నాకు చెప్పలేనంత ఇష్టం కలుగుతున్నది.


బాహుబలి చిత్రంలో అదు్తంగా కనిపించారు. బాహుబలిగా ప్రభాస్ తప్ప మరొకరిని ఊహించుకోలేం. ప్రస్తుతం నేను ప్రభాస్ ఫ్యాన్‌గా మారిపోయాను అని చెప్పారు.

ప్రస్తుతం రణ్‌బీర్ కపూర్ జగ్గా జాసూస్ చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన మాజీ ప్రేయసి కత్రినా కైఫ్ జోడిగా నటిస్తున్నది. స్వయంగా నిర్మాతగా మారి నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రముఖ దర్శకుడు అనురాగ్ బసు డైరెక్షన్ చేశారు. ఈ చిత్రం జూలై 14న ప్రేక్షకుల ముందుకు వస్తున్నది. ఈ సినిమా తర్వాత నిర్మాతగా మరే చిత్రాన్ని నిర్మించబోనని రణ్ బీర్ అనూహ్యమైన నిర?యం తీసుకోవడం గమనార్హం. నేను నిర్మాతగా న్యాయం చేకూర్చలేను. ఆర్థిక వ్యవహారాలను చూసుకోవడంలో నేను అంతగా రాణించలేను. సినీ నిర్మాణ బాధ్యతలు నా వల్ల కావు. ఆ నిర్వహణ నాతో కాదు. దర్శకుడు అనురాగ్ బసు చాలా బాధ్యతలు పంచుకోవడంతో నా పని సులభమైంది అని రణ్ బీర్ అన్నారు.

ఇటీవల తనపై కత్రినా చేసిన వ్యాఖ్యలపై రణ్‌బీర్ చాలా ఫన్నీగా స్పందించారు. నేను ఓవర్ యాక్షన్ చేస్తానని కత్రినా చెప్పింది. అది వాస్తవమో కాదో తెలియదు. కానీ కత్రినాకు అసలు యాక్టింగ్ రాదని కత్రినానకు రణ్ బీర్ కౌంటర్ ఇచ్చాడు. చాలా చిత్రాల్లో కత్రినా నటించినట్టు ఎక్కడ కనిపించలేదని చురకలు అంటించారు.

## రోబో 2.0 స్థాయిలో

ప్రస్తుతం టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా స్పైడర్ సినిమాను తెరకెక్కిస్తున్న మురుగదాస్, త్వరలో మరో టాలీవుడ్ స్టార్ హీరోతో సినిమా చేసేందుకు రెడీ అవుతున్నాడు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా మురుగదాస్ దర్శకత్వంలో సినిమా ప్లాన్ చేస్తున్నారట. స్పైడర్ తర్వాత కోలీవుడ్ ఇళయదళపతి విజయ్‌తో మరో సినిమాను తెరకెక్కించే ప్రయత్నాలు చేస్తున్నాడు మురుగ దాస్. ఈ సినిమా సెట్స్ మీదకు ఇంకా వెళ్లకుండానే ఆ తర్వాతి సినిమా గురించి ఆలోచిస్తున్నాడు. ఆ సినిమాను మరో తెలుగు హీరోతోనే చేయాలని ప్లాన్ చేస్తున్నారట కోలీవుడ్ నిర్మాతలు. మెగా ఫ్యామిలీ వారసుడు రామ్ చరణ్‌తో మురుగదాస్ జోడీ కట్టేలా కోలీవుడ్ నిర్మాతలు ప్రయత్నాలు



ప్రారంభించారని తెలుస్తోంది. రొటీన్ ఫార్ములాకు భిన్నంగా సినిమాలు చేస్తున్న రామ్ చరణ్, మురుగదాస్ దర్శకత్వంలో కమర్షియల్ ఎంటర్ టైనర్ చేసేందుకు ఓకె చెప్తాడని భావిస్తున్నారు. అయితే ఈ సినిమా పట్టాలెక్కడానికి చాలా సమయం పట్టేలా ఉంది. ప్రస్తుతం రోబో 2.0 సినిమాను నిర్మిస్తున్న లైకా ప్రొడక్షన్స్.. మురుగదాస్-చెర్రీ కాంబినేషన్ కోసం ట్రై చేస్తోందని అంటున్నారు.

# ఇసుక విక్రయాల తీరుపై మంత్రి ఆగ్రహం



విజయవాడ : పేదల ఇంటి నిర్మాణాలకు వినియోగించే ఉచిత ఇసుకను అధిక ధరలకు విక్రయించే లారీ, ట్రాక్టరు యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ఆదేశించారు. నగరంలోని కలెక్టరు విడిది కార్యాలయం నుంచి అధికారులతో కలెక్టరు లక్ష్మీకాంతం నిర్వహించిన దూర,దృశ్య శ్రవణ సదస్సు (వీసీ)లో మంత్రి ఉమా పాల్గొని సమీక్షించారు. నగర శివారులోని ఇసుక రీచ్‌లలో రూ.800లకు లభిస్తున్న ఇసుకను, విజయవాడలో రూ.6 వేలకు విక్రయిస్తుండడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మచిలీపట్నంలో లారీ ఇసుక రూ.11 వేల వరకూ, ట్రాక్టరు ఇసుక రూ.3 వేలకు విక్రయిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇసుక రేవుల వద్ద కిలో మీటర్ల మేర లారీలు, ట్రాక్టర్లను బారులు తీరి నిలిపిఉంచి, ట్రాఫిక్ ఇబ్బందులకు కూడా గురి చేస్తున్నారని, ఇలాంటి వారిని ఉపేక్షించేంది లేదని హెచ్చరించారు.

పోలీసు, రెవెన్యూ, రవాణా, గనుల శాఖల అధికారులు సమన్వయంతో ఇసుకను అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కృష్ణా నదికి గోదావరి జలాలు 8,500 క్యూసెక్కులు విడుదల కానున్నందున కాల్వల చివరి భూములకు కూడా నీరందేలా చూడాలని మంత్రి ఉమా సూచించారు. వార్తా పత్రికల్లో వస్తున్న ప్రతి కూల వార్తలను అధికారులు చదవాలన్నారు.

నీరు.. ప్రగతి పనులకు రెండు వారాలే గడువు

జిల్లాలో రూ.100 కోట్ల అంచనాతో చేపట్టిన నీరు.. ప్రగతి పనులు ఈనెల 20 వ తేదీకి పూర్తి చేయాల్సి ఉన్న క్రమంలో చెక్ డ్యాంలు, పంట సంజీవని, నీటి కుంటలు, పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టరు బి.లక్ష్మీకాంతం సంబంధిత అధికారులను ఆదేశించారు. దూర, దృశ్య శ్రవణ సదస్సు (వీసీ)లో కలెక్టరు మాట్లాడుతూ, నీరు.. ప్రగతి పనుల ద్వారా జిల్లాలోని మెట్ట ప్రాంతమైన ముసునూరు మండలంలో 22 మీటర్ల మేర పెరిగిందన్నారు. పనులు చేపట్టక ముందు 80 మీటర్ల లోతులో ఉన్న భూగర్భ జలాలు, నేడు 58 మీటర్లకు చేరుకున్నట్లు వివరించారు. జిల్లాలో 3,30,752 హెక్టార్ల సాగు విస్తీర్ణం ఉండగా, ఇప్పటి వరకూ లక్ష హెక్టార్లలో రైతులు పంటలు వేశారని, అయితే ఇ-క్రాపులో మాత్రం 7,500 హెక్టార్లు మాత్రమే నమోదయిందని, రెండు రోజుల్లో పూర్తి సాగు విస్తీర్ణం నమోదు కావాలని ఆదేశించారు.

విద్యాశాఖపై సమీక్షిస్తూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలు ఫీజుల వివరాలను బోర్డుల ద్వారా ప్రదర్శించాలని, లేని పక్షంలో ఆయా పాఠశాలల గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు. అమృత హస్తం, వైద్యం తదితరాలపై కలెక్టరు సమీక్షించారు. వీసీలో జేసీ గంధం చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# నితీశ్‌ను కలవనున్న రాహుల్‌గాంధీ

దిల్లీ: బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌తో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు ఆ పార్టీ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. కాంగ్రెస్, నితీశ్ మధ్య ఇటీవల కాలంలో విభేదాలు పొడచూపిన నేపథ్యంలో దాన్ని చక్కదిద్దేందుకు వీరిద్దరి మధ్య ఈ భేటీ జరగుతోన్నట్లు సమాచారం. విపక్షాల రాష్ట్రపతి అభ్యర్థి మీరాకుమార్‌కు నితీశ్ మద్దతు ఇవ్వనని చెప్పడం, కొన్ని రోజులుగా కాంగ్రెస్‌పై ఆయన విమర్శలు చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్- జేడీయూ మధ్య సంబంధాలు బెడిసికొడుతున్నట్లు వూహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటువంటి సమయంలో రాహుల్, నితీశ్‌తో వ్యక్తిగతంగా భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# క్రికెట్ కోసం ఉద్యోగం వదులుకుని..



న్యూఢిల్లీ : లక్షల్లో వేతనం.. ఎంఎన్‌సీలో ఉద్యోగం. ఏసీ గదుల్లో విధులు. ఇంతకుమించి అవకాశం వస్తే ఎవరు మాత్రం కాదనుకుంటారు. అయినా వద్దనుకుంది! ఉన్నత స్థాయి ప్రభుత్వ కొలువు. గౌరవప్రదమైన వృత్తిని పక్కనపెట్టింది. ఇంతకుమించిన అవకాశమేమైనా వచ్చిందా? ఆమెను ఇంకేదైనా ప్రభావితం చేసిందా? అవును.. దేశం తరపున.. దేశం కోసం.. ఆడే అవకాశం ఆమెను ఎంఎన్‌సీ ఉద్యోగాన్ని కాదనేలా చేసింది. క్రికెట్‌పై ఆమెకున్న మక్కువ.. బంతిపై ఉన్న మమకారం ప్రభుత్వ కొలువులో కొనసాగుతూనే జాతీయ జట్టులో చేరే దిశగా ప్రేరేపించింది. ఆమెవరో కాదు మహిళా ప్రపంచకప్‌లో భారత పేస్ సంచలనం.. శిఖా పాండే!!

శిఖా పాండేది దేశంలోనే అతి చిన్న రాష్ట్రమైన గోవా. చిన్నతనం నుంచి చదువులో చురుకుదనం. మరోవైపు 15 ఏళ్ల ప్రాయంలోనే 2004 నుంచి గోవా తరపున మహిళా క్రికెట్ జట్టుకు ఎంపికైంది. 2007-08 సీజన్‌లో గోవా మహిళల సీనియర్ జట్టుకు ఆడింది. ఒకవైపు చదువులో కొనసాగుతూనే మరోవైపు క్రికెట్‌లో రాణిస్తోంది. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసింది. ఎంఎన్‌సీల్లో ఓ వైపు ఉద్యోగాలు వస్తున్నా.. జాతీయ జట్టులో స్థానం కోసం వాటిని వద్దనుకుంది. అయితే 2010 ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేయకపోవడంతో అనంతరం ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగం సాధించింది. శిక్షణ పూర్తిచేసుకుని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ ఆఫీసర్‌గా ఉద్యోగం సంపాదించింది. కష్టతరమైన ఉద్యోగం అయినప్పటికీ.. తన కలల క్రికెట్‌ను వీడలేదు శిఖా. ఆమె ప్రతిభను గుర్తించిన సెలక్టర్లు 2014 బంగ్లాదేశ్‌తో టీ20 పర్యటనకు జట్టుకు ఎంపికచేశారు. అందులో తన సత్తాను చాటిన శిఖా.. ప్రస్తుతం మహిళా ప్రపంచకప్‌లో పేస్ బౌలర్‌గా రాణిస్తోంది. ఓపెనర్ బౌలర్ జులన్ గోస్వామితో కలిసి ఓపెనింగ్ బౌలింగ్ చేస్తోంది. ఇంకో విషమేంటంటే గోవా తరపున పురుషుల్లో గానీ, మహిళల్లో గానీ ఇప్పటి వరకు ఎవరూ జాతీయ జట్టుకు ఎంపిక కాలేదు. ఆ ఘనత కూడా శిఖాకే దక్కడం విశేషం.

# జీఎస్టీపై రోజుకు 10వేల ఫోన్‌కాల్స్



దిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థలో నవశకంగా అభివర్ణిస్తూ.. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన వస్తు-సేవల పన్ను(జీఎస్టీ)పై ఇంకా సందేహాలు, అనుమానాలు వస్తూనే ఉన్నాయి. తమకు వచ్చే సందేహాలను నివృత్తి చేసుకొనేందుకు జీఎస్టీ నెట్‌వర్క్‌కు చెందిన హెల్ప్‌లైన్ నంబర్‌ను ప్రజలు ఆశ్రయిస్తున్నారు వర్తకులు, పన్ను చెల్లింపుదారులు. జీఎస్టీపై వ్యాపారుల్లో ఇంకా కాస్త గందరగోళం నెలకొందని, దాని గురించి పూర్తిగా తెలుసుకునేందుకు తమ కాల్ సెంటర్‌కు ఫోన్లు చేస్తున్నారని జీఎస్టీఎన్ ఛైర్మన్ నవీన్ కుమార్ అన్నారు. సగటున రోజుకు 10వేల కాల్స్ వస్తున్నట్లు చెప్పారు. నోయిడా నుంచి ఆపరేట్ చేస్తున్న ఈ కాల్‌సెంటర్‌లో 400 మంది ఎగ్జిక్యూటివ్‌ల బృందం వినియోగదారుల సందేహాలను నివృత్తి చేస్తోందని వివరించారు.ఒకే దేశం- ఒకే పన్ను నినాదంతో కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్నును జులై 1 నుంచి అమల్లోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

# రజనీ ఆస్తులపై ఈడీతో విచారణ జరపాలి

## ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి



దిల్లీ: భాజపా ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి మరోసారి సూపర్‌స్టార్ రజనీకాంత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇటీవల రజనీ వైద్యపరీక్షల నిమిత్తం అమెరికాకు వెళ్లిన సంగతి తెలిసిందే. అక్కడ రజనీ ఓ క్యాసినోలో కూర్చున్న ఫొటోను స్వామి తన ట్విటర్‌లో పోస్ట్ చేశారు. వావ్..! రజనీకాంత్ అమెరికాలోని ఓ క్యాసినోకి వెళ్లారు. తన ఆరోగ్యం కుదుటపడాలని గ్యాంబ్లింగ్ చేస్తున్నారేమో. రజనీకి అంత డబ్బు ఎక్కడిదో ఈడీ వెంటనే విచారణ చేపట్టాలి అంటూ ట్వీట్ చేశారు. ఇదివరకు కూడా రజనీపై సుబ్రహ్మణ్య స్వామి సంచలన వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు. తలైవా రాజకీయ అరంగేట్రంపై స్వామి స్పందిస్తూ..

ఆయన నిజంగానే తమిళ వ్యక్తి అని నిరూపించుకోవాలని, రాజకీయాల్లోకి వస్తే వ్యవస్థ నాశనమవుతుందన్నారు. అంతేకాకుండా రజనీ రాజకీయాలకు పనికిరారంటూ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

# లంక, కివీస్‌తో బీసీసీఐ చర్చలు



దిల్లీ: వెస్టిండీస్‌తో ఐదు వన్డేలు, ఒక టీ20 సిరీస్ అనంతరం భారత జట్టు శ్రీలంకలో పర్యటించనుంది. ఈ పర్యటనలో ఆతిథ్య జట్టుతో భారత్ వన్డే, టెస్టు, టీ20 సిరీస్‌లను ఆడనుంది. సెప్టెంబరులో శ్రీలంక పర్యటన ముగించుకుని కోహ్లి సేన భారత్ రానుంది. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో ఆడాల్సి ఉంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా క్రికెటర్లు పాల్గొనే సిరీస్‌లు ప్రశ్నార్థకంగా మారిన సంగతి తెలిసిందే. జీతభత్యాల విషయంలో క్రికెటర్లకి-ఆస్ట్రేలియా బోర్డు మధ్య వివాదాలు తారస్థాయికి చేరడంతో ఇప్పటికే దక్షిణాఫ్రికా పర్యటనను ఆస్ట్రేలియా-ఎ బహిష్కరించింది. దీంతో బీసీసీఐ ఆలోచనలో పడింది. ఆస్ట్రేలియాతో సిరీస్ రద్దైతే ఆటగాళ్లు సుమారు 5 నెలల పాటు క్రికెట్‌కి దూరంగా ఉండాల్సి వస్తోంది. తిరిగి 2018 జనవరిలో దక్షిణాఫ్రికాతో ఆడనున్నారు.

దీనిపై చర్చించిన బీసీసీఐ నవంబరు, డిసెంబరులో శ్రీలంక, న్యూజిలాండ్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు నిర్వహించాలని చూస్తోంది. ఇప్పటికే శ్రీలంక బోర్డుతో మాట్లాడగా... వారి నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు సమాచారం. న్యూజిలాండ్ బోర్డుతో కూడా బీసీసీఐ వర్గాలు చర్చలు జరపగా వారి నుంచి ఇంకా ఎలాంటి స్పందన రానట్లుగా తెలుస్తోంది.

# ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ఎన్నికల తోడ్పాటు

## జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం


విజయవాడ : ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ఎన్నికలు తోడ్పడతాయని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం పేర్కొన్నారు. మాచవరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాలలో ప్రతి ఎన్నికల్లో ఓటు వేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించే కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడు తూ 18 ఏళ్లు వయసు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 31 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ తిరిగి 18 ఏళ్లు వయసు నిండిన వారిని ఓటరుగా నమోదు చేస్తారన్నారు. జిల్లాలోని 16 నియోజకవర్గాల్లో ఈ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ ద్వారా కూడా ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. సీఈవో ఆంధ్రా.ఎన్ఐసి వెబ్‌సైట్ అవకాశం కల్పిస్తుందన్నారు. ఓటర్లుగా నమోదుకు ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. అన్ని కళాశాలల్లో ప్రత్యేకంగా అంబాసిడర్లను ఏర్పాటు చేసుకోవాలని కళాశాలల యాజమాన్యాలకు సూచించారు. అనంతరం ప్రలోభాలకు, ఒత్తిడికి లొంగకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

***కళాశాలను పరిశీలించిన కలెక్టర్***

ఎస్సారార్ డిగ్రీ కళాశాలలో తాత్కాలికంగా బీకాం తరగతులు నిర్వహిస్తున్న కంచకచర్ల సాంఘిక సంక్షేమ ప్రభుత్వ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను కలెక్టర్ బి.లక్ష్మీకాంతం సందర్శించి విద్యార్థులకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు.


అనంతరం జవహర్ నాలెడ్జ్ కేంద్రాన్ని పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి, పలువురు అధ్యాపకులు ఉన్నారు.

# దూరవిద్య ఫలితాలు విడుదల



విజయవాడ : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన దూరవిద్య ద్వితీయ సంవత్సరం రెగ్యులర్, సప్లిమెంటరీ ఫలితాలు విడుదల చేశారు. వర్సిటీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్‌బాబు ఫలితాలను వెల్లడించారు. బీఎస్సీలో 3942 మంది హాజరు కాగా 2631 మంది, బీఏలో 4210మందికి 3405, బీకామ్ జనరల్‌లో 2183 మందికి 1711, బీకామ్ కంప్యూటర్స్‌లో 1585 మందికి 1033 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎస్కేయూ దూరవిద్యతో పాటు అన్ని పరీక్షల విభాగాలను ఒకే గొడుగు కిందకు ఉపకులపతి రాజగోపాల్ తీసుకు రావడంతో ఫలితాలు త్వరితగతిన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యూషన్ ఆచార్య జె.శ్రీరాములు, పాలక మండలి సభ్యులు ఫణీశ్వరరాజు, మల్లికార్జున రెడ్డి, ఆర్థిక అధికారి ఆనంద్‌కుమార్, ఏఆర్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శబరిమల హుండీలోకి పాక్ కరెన్సీ ఎలా వచ్చింది !



తిరువనంతపురం: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమలలో పాకిస్థాన్ కరెన్సీ కలకలం రేపింది. ఆలయంలోని హుండీలో ఒక పాకిస్థానీ కరెన్సీ నోటును పోలీసులు గుర్తించారు. ఆలయ సిబ్బంది హుండీని తెరచి నగదు లెక్కిస్తుండగా, వారికి పాకిస్థాన్‌కు చెందిన 20 రూపాయల నోటు కనిపించింది. ఆ నోటు ముడతలు పడిపోయిన స్థితిలో లభ్యమైంది. జూన్ 28న ఆలయం తెరిచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సందర్భంగా ఎవరో హుండీలో వేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆలయ హుండీలో అన్ని దేశాల కరెన్సీ వస్తుంటుందని, అయితే తొలిసారిగా పాకిస్థాన్ కరెన్సీ వచ్చిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారని పథానంమిట్ట ఎస్పి సతీష్ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి, ఇంటెలిజెన్స్ బ్యూరో కు తెలియజేశామన్నారు. హుండీలో ఈ నోటును ఎవరువేశారని తెలుసుకునేందుకు సీసీ పుటేజ్ పరిశీలించామన్నారు. అయినా ఫలితం లేదన్నారు. అయితే అనుమానం ఉన్న అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఓవర్ లోడ్.. 70 మందిని బలిగొంది

బంగుయ్ : సెంట్రల్ ఆఫ్రికాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఒవర్ లోడ్, ప్రయాణికులతో వెళుతున్నట్రక్కు అదుపు తప్పి బోల్తా పడింది. దాంతో 78 మంది అక్కడికక్కడే దుర్మరణం చెందారు. వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. అయితే గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించకుండా నేరుగా వారి ఇళ్లకే పంపడం గమనార్హం.

ఓ పక్క ఓవర్ లోడ్, మరోపక్క ప్రయాణికులను ఎక్కించుకోవడమే కాకుండా ట్రక్కును అతివేగంగా నడపడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకుందని అధికారులు వెల్లడించారు. పలు గ్రామాల్లో సరైన రవాణా సదుపాయం లేకపోవడంతో ప్రజలు ఎక్కువగా లారీలు, ట్రక్కుల్లో ప్రయాణిస్తుంటారని.. అవి కూడా సరైన కండిషన్‌లో ఉండవని పేర్కొన్నారు.






Editor : Bete Sai Trilok, Printed and Published by Bete Chandra Sekhar on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from D.No:58-3-15/1A, Atchamma Street, Patamata, Vijayawada-520 010, A.P. and Printed at **VIJAYABHANU PRESS,** D.No.9-3-17, Pithapuram Colony, Visakhapatnam -530 003, RNI No.APTEL/2008/24468, ★ e-mail: vijayabhanudaily@gmail.com